# న్యూస్ ఇండియా

తెలుగు జాతీయ దినపత్రిక www.newsindiatelugu.com

హైదరాబాద్ | సంపుటి : 3 సంచిక : 233 | 12-5-2024 ఆదివారం | పేజీలు : 8 వెల : రూ. 3

Published From Hyderabad, Circulated by Rangareddy, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## పదేళ్ల నిజం కేసీఆర్ పాలన.. పదేళ్ల విషం నరేంద్ర మోదీ పాలన



- గత పదేళ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలన్న కేటీఆర్
- కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చిందా? అంటూ నిలదీసిన బీఆర్ఎస్ నేత
- కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేసిందేమీ లేదంటూ విమర్శ
- ప్రజల తరపున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని వ్యాఖ్య
- పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలన్న కేటీఆర్

వివరాలు 2లో..

# మూగబోయిన మైకులు..

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎన్నికల ప్రచారం





దేశవ్యాప్తంగా నాలుగో దశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో మైకులు మూగబోయాయి. చివరి రోజున ప్రచారాలతో హోరెత్తించారు నేతలు. బల్క్ SMSలపై ఈసీ నిషేధం విధించింది. నియోజకవర్గాల్లో స్థానికేతరులు ఉండొద్దని ఆదేశించింది. కేంద్ర కంపెనీల బలగాలతో భారీ భద్రతను ఏర్పాటు చేసింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మూడు దశల్లో 285 లోక్ సభ సెగ్మెంట్ లలో పోలింగ్ పూర్తైంది. మే13 సోమవారం రోజున నాలుగో విడతలో 10 రాష్ట్రాల్లోని 96 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. జూన్ 1 వరకు సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఎగ్జిట్ పోల్స్ పై ఈసీ నిషేధం విధించింది.

వివరాలు 2లో..

- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఆరు గంటలకు ముగిసిన ప్రచారం
- తెలుగు రాష్ట్రాలతో పాటు మరో 8 రాష్ట్రాల్లోని పలు నియోజకవర్గాల్లో ఎల్లుండి పోలింగ్
- తెలంగాణలో 17 లోక్ సభ స్థానాల్లో ఎన్నికలు
- ఏపీలో 25 లోక్ సభ స్థానాలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు

## 75 ఏళ్లు నిండినా.. మోదీనే ప్రధాని

### రిటైర్ అవ్వాలనేది బీజేపీ రాజ్యాంగంలో లేదు




- ఆర్ఆర్ ట్యాక్స్ అంటే.. రేవంత్-రాహుల్ ట్యాక్స్
- గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- సర్జికల్ స్ట్రైక్స్‌ను సీఎం రేవంత్ ప్రశ్నిస్తున్నారు
- నా ఫేక్ వీడియోతో ఆయన తప్పు చేశారు
- పాలమూరు-రంగారెడ్డి కూడా అవినీతి ప్రాజెక్టే
- కేజ్రీవాల్‌కు సుప్రీం క్లీన్‌చీట్ ఇవ్వలే: అమిత్ షా

**న్యూస్ ఇండియా తెలుగు:** "మోదీకి 75 ఏళ్ల వయసు దాటాక ప్రధాని ఎవరని ప్రశ్నిస్తున్నారు. 75 ఏళ్లు దాటినా మోదీనే ప్రధానిగా ఉంటారు. 75 ఏళ్ల వయసు దాటిన తర్వాత రాజకీయాల నుంచి రిటైర్ అవ్వాలని బీజేపీ రాజ్యాంగంలో ఎక్కడా లేదు" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టంచేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మోదీ రిటైర్ అవుతారా? అంటూ చేసిన వ్యాఖ్యలపై అమిత్‌షా ఈ మేరకు స్పందించారు. మోదీ రిటైర్ అవుతారంటూ ఇండీ కూటమి సంతోషించాల్సిన అవసరమే లేదన్నారు.

వివరాలు 2లో..

## మతచిచ్చుకు మోదీ యత్నం



- మునుపెన్నడూ లేని విధంగా విద్వేష కుట్రలు
- అల్లర్లతో పెట్టుబడులు వెనక్కి వెళ్లే ప్రమాదం
- ప్రాజెక్టుల్లో ప్రజలను ముంచిన దుర్మార్గుడు వెంకట్రామారెడ్డి.. అతడికి బీఆర్ఎస్ టికెటా?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం
- రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల రద్దు బీజేపీ అజెండా
- పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనలో ఇచ్చిందేమీ లేదు :రేవంత్

వివరాలు 2లో..

# తెలంగాణ గడ్డ నుంచే.. మోదీ ఓటమికి నాంది

- ఆ చైతన్యాన్ని రాష్ట్ర ప్రజలు చాటిచెప్పాలి.. ప్రధాని అబద్ధాలకోరు
- పదేళ్లలో చేసిందేమిటో చెప్పలేక.. కన్నీళ్లు
- ప్రాణాలు పోయినా రాజ్యాంగం మార్పునకు
- భారతీయులు అంగీకరించరు
- మార్చడానికి అది మోదీ రాసిన రాజ్యాంగమా?
- ప్రజల మీద ఏఏ (అదానీ, అంబానీ) ట్యాక్స్
- మా కుటుంబానికి తెలంగాణతో తరతరాల
- అనుబంధం.. నేను మీ సోదరిని
- దేశం కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి
- తాండూరు, కామారెడ్డి సభల్లో ప్రియాంక



**న్యూస్ ఇండియా తెలుగు:** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ఓటమి తెలంగాణ నుంచే ప్రారంభం కావాలని... కాంగ్రెసకు ఓటువేసి ఇండియా కూటమిని గెలిపించా లని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ పిలుపునిచ్చారు. ఇప్పుడిప్పుడే దేశంలో మార్పు వస్తోందని, బీజేపీ ప్రభుత్వం వద్దని, మోదీ పాలనను అంతమొందించాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. పదేళ్ల మోదీ పాలనలో దేశంలోని ఏ ఒక్క వర్గానికి ఎలాంటి మేలు జరగలేదని, కార్పొరేట్ కంపెనీల అధిపతులకు మాత్రమే లబ్ధి జరిగిందని.. పేదలు ఆర్థికంగా మరింత నష్టపోయారని తెలిపారు. 'దేశ పేద ప్రజల సంపదను ప్రధాని మోదీ తన మిత్రులకు దోచిపెట్టాడు. రైల్వేలు, పోర్టులు, విమాన, విద్యుత్ కాంట్రాక్టులను అదానీ, అంబానీలకు కట్టబెట్టారు. పెట్టుబడిదారులకు

వివరాలు 2లో..

## నా మీద తిట్లు.. దేవుడి మీద ఒట్లు తప్ప మరేం లేదు

- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పై ప్రజాగ్రహం వెల్లువెత్తుతుందన్న కేసీఆర్
- రాష్ట్రం దివాలా తీసిందని ఏ సీఎం చెప్పరంటూ వ్యాఖ్య
- ఏ ఆగస్టు 15వ తేదీకి రుణమాఫీ చేస్తారో రేవంత్ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..



## అన్ని దారులూ ఏపీ వైపే!



- ఓటు దారిలో బస్సులు, రైళ్లు, విమానాలు కిటకిట
- హైదరాబాద్ - విజయవాడ హైవేపై కార్ల ప్రవాహం
- తెలంగాణ బస్సుల క్లియరెన్స్ కోసం
- బెజవాడ సీపీకి ఫోన్ చేసిన అక్కడి అధికారులు
- గరికపాడు చెక్ పోస్టు వద్ద ప్రత్యేక లైన్‌కు విజ్ఞప్తి
- చిల్లకల్లు, కీసర టోల్‌గేట్ల దగ్గర ప్రత్యేక లైన్‌లు

వివరాలు 2లో..

# వైసీపీకి ఓటేయొద్దు



- వేస్తే మళ్లీ గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్టే
- జగన్ దేశం దాటాలంటే కోర్టు అనుమతి కావాలి.. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రా!
- నా నేల రౌడీల చేతుల్లోకి వెళ్లడం ఇష్టం లేదు
- మార్పు కోసం కూటమికి ఓటడుగుతున్నా

వివరాలు 2లో..

## ఏపీ ప్రజల ఆశీర్వాదాలు కూటమికే

- తిరుపతిలో ఎన్డీయే కూటమి భారీ రోడ్ షో
- హాజరైన జేపీ నడ్డా, నారా లోకేశ్, నాగబాబు
- ఏపీలో ఇసుక, లిక్కర్, భూ మాఫియా నడుస్తున్నాయన్న నడ్డా
- ప్రజల ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని ధీమా

వివరాలు 2లో..



**న్యూస్ ఇండియా తెలుగు:** తిరుపతిలో ఎన్డీయే కూటమి భారీ రోడ్ షో నిర్వహించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.




# తెలంగాణ గడ్డ నుంచే.. మోదీ ఓటమికి నాంది

- మొదటి పేజి తరువాయి

రూ.16లక్షల కోట్ల రుణమాఫీ చేశారు. కానీ పేదలకు, రైతులకు ఒక్కరూపాయి కూడా మాఫీ చేయలేదు.

దేశంలోని ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో విద్వేషాలు సృష్టించడమే లక్ష్యంగా పనిచేశారే తప్ప దేశాభివృద్ధికి పాటు పడలేదు' అని ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ తాండూరులో నిర్వహించిన జనజాతరసభలో, కామారెడ్డిలో జరిపిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లలో ప్రియాంక ప్రసంగించారు. తెలంగాణ ప్రజలు శ్రమించి.. ఈ ప్రాంతాన్ని సుభిక్షంగా మార్చుకున్నారని, బీజేపీ పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రియాంక సూచించారు. ఈ ప్రాంతం చైతన్యవంతమైన ప్రాంతమని, విద్వేషం వద్దు.. స్వచ్ఛమైన పాలన కావాలంటూ ఇక్కడి నుంచి సందేశం ఇవ్వాలని కోరారు. అవినీతిని అంతమొందిస్తాం, నల్లధనం వెనక్కు తీసుకొస్తామన్న నినాదాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఎలక్టోరల్ బాండ్స్ వంటి అవినీతి స్కీములను తీసుకువచ్చిందని ప్రియాంక నిప్పులు చెరిగారు. దేశంలో ఎక్కడ మహిళలపై అత్యాచారాలు జరిగినా.. బాధితుల పక్షాన బీజేపీ నిలబడలేదని, అత్యాచారం చేసిన వారి పక్షానే ఆ పార్టీ నిలబడిందన్నారు. 'దేశంలో అత్యున్నతమైన పదవి ప్రధాని పదవి. ఆ పదవిలో పదేళ్లుగా ఉన్న వ్యక్తి.. ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం చేయట్లేదు. వేదికలపైన కన్నీళ్లు పెట్టుకుంటారు. పచ్చి అబద్ధాలు చెబుతుంటారు. ఈ ప్రధాని దుర్భలుడు.. అబద్ధాల కోరు. ప్రజల కోసం ఏమీ చేయలేదు కాబట్టే అబద్ధాలు మాట్లాడుతుంటారు' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోపైనా పొద్దస్తమానం అబద్ధాలే చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ పత్రం.. ప్రజల సంపదను వారి జేబుల్లోకి చేర్చే పత్రం అని వివరించారు. పదేళ్ల పాలనలో ప్రజల కోసం మోదీ చేసిందేమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రారంభించిన స్కీమ్‌లనే పేర్లు మార్చుకుని మోదీ ఫొటోలు పెట్టుకుని కొత్త పథకాలుగా ప్రజలముందు పెట్టారని ప్రియాంక ఆరోపించారు. ఈ పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ధనవంతుల కోసమే పని చేసిందని, పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, మధ్యతరగతి జీవుల కోసం ఏమీ చేయలేదన్నారు. పంటకు నష్టం వాటిల్లి.. కూతురు పెళ్లి, పిల్లల చదువులు వంటి ఖర్చులతో రైతులపై రుణభారం పెరుగుతున్నా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయమూ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద నోట్ల రద్దుతో చిన్నవ్యాపారుల నడ్డి విరిగి పోయిందన్నారు. రైతులు, కార్మికులు, స్టార్టప్ కంపెనీలు, ఐటీ రంగం ఆదాయాలు తగ్గిపోయాయని చెప్పారు.

**సామాన్యులపై ఏఏ ట్యాక్స్**

గడిచిన మూడేళ్లుగా సామాన్య ప్రజలకు వెచ్చించే బడ్జెట్ రూ.9 లక్షల కోట్ల మేర తగ్గిందని, అదే సమయంలో ధనవంతులపై పన్నుల భారం పెరగకపోగా.. వారికి ఉన్న రుణాలను మోదీ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. దేశంలోని సామాన్య ప్రజలు ఏఏ ట్యాక్స్‌ను భరిస్తున్నారని, ఏఏ అంటే అంబానీ, అదానీ అని.. వారిపై వేయాల్సిన ట్యాక్స్‌లను సామాన్య ప్రజలు భరిస్తున్నారని ప్రియాంక చెప్పారు. మీడియా కూడా వారి చేతిలోనే ఉండడంతో వాస్తవాలు ప్రజలకు తెలిసే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఈ పదేళ్లలో ఏం చేశామన్నది చెప్పి ఓటు అడిగే ధైర్యం ప్రధాని మోదీ, ఆయన మంత్రి వర్గానికి లేకుండా పోయిందన్నారు.

## మతచిచ్చుకు మోదీ యత్నం

హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏనాడు చూడని విధంగా.. రక్తపాతం, కత్తులతో నరుక్కోవడం, మతాలు, కులాలుగా సమాజం విడిపోయేలా వైషమ్యాలను రెచ్చగొట్టేలా దుష్టశక్తులు పనిచేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బ తింటే పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తాయా? అని సీఎం ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు పటాన్‌చెరు, తాండూరు, కామారెడ్డిలలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగసభలు, రోడ్‌షోలలో రేవంత్ ప్రసంగించారు.

బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి, రిజర్వేషన్లను రద్దు చేయడమే ఎజెండాగా బీజేపీ పని చేస్తోందని.. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు ఈ కుట్రను అర్థం చేసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన అన్ని లోక్‌సభ ఎన్నికలు అభివృద్ధి, ప్రజాసంక్షేమం ఎజెండాగా జరిగాయని సీఎం గుర్తు చేశారు. ఈ ఎన్నికలు మాత్రం.. భారతీయులకు హక్కులనిచ్చి, పేదల తలరాతలు మార్చిన అంబేద్కర్ రాజ్యాంగానికి ఎసరు పెట్టేలా స్వయంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగిన నేపథ్యంలో జరుగుతున్నాయని చెప్పారు. పదేళ్లలో రాష్ట్రానికి బీజేపీ, బీఆర్ఎస్ పభుత్వాలు చేసింది శూన్యమన్నారు.

పటాన్‌చెరు వరకు మెట్రోరైలు, ఐటీఐఆర్, మూసీ రివర్ డెవలప్‌మెంట్‌కు నిధులు, బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ఇలా ఏదీ ఇవ్వకుండా గాడిద గుడ్డు మాత్రం ఇచ్చిన మోదీ తెలంగాణ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

## అన్ని దారులూ ఏపీ వైపే!

రాష్ట్రంలో ఎన్నికలు కాక పుట్టిస్తున్నాయి. సోమవారం జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏపీలో ఓటు హక్కుకలిగిన ప్రతి ఒక్కరూ కదలి వస్తున్నా రు. బస్సులు.. రైళ్లు.. విమానాలు.. కార్లు.. అన్ని కిటకిటలాడిపోతున్నాయి. దూరప్రాంతా లైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి ఐటీ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు మొదలు సామాన్యుల వరకు విజయవాడకు పోటెత్తుతున్నారు. మరోవైపు రైళ్లు కిటకిటలాడిపోతున్నాయి. ఇంకో వైపు విమానాల్లో ప్రవాసుల రాకతో హడావిడి నెలకొంది. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై బస్సులు, కార్లు పోటెత్తాయి. ఏపీకి చెందిన 231 షెడ్యూల్ బస్సులు కిటకిటలాడుతున్నాయి. గరికపాడు చెక్‌పోస్టు దగ్గర బస్సులు, వాహనాల తనిఖీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటంతో టీఎస‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. విజయవాడ సీపీ రామకృష్ణకు ఫోన్ చేశారు. గరికపాడు చెక్‌పోస్టు దగ్గర టీఎస‌ఆర్టీసీ బస్సులు ఏపీలోకి ప్రవేశించటానికి వీలుగా ప్రత్యేక లైన్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టవచ్చని సూచించారు. వెంటనే సీపీ కూడా స్పందించి గరికపాడు చెక్‌పోస్టుతో పాటు, చిల్లకల్లు, కీసర టోల్‌గేట్ల దగ్గర హైదరాబాద్ నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేక లైన్ కేటాయించారు. మరోవైపు ఆర్టీసీ బస్సులతో పాటుగా అద్దె కార్లు, సొంత కార్లలో... జాతీయ రహదారిపై ఇసుక వేస్తే రాలనంతగా విజయవాడకు వస్తున్నారు. ఎన్నికల ముందు ఇంత భారీ సంఖ్యలో కార్లు రావటంతో బోర్డర్ చెక్ పోస్టులలో ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. కీసర టోల్‌గేట్ దగ్గర జాతీయ రహదారిపై వస్తున్న వాహనాల శ్రేణి యుద్ధానికి వస్తున్నట్టుగా ఉంది. ప్రధానంగా హైదరాబాద్ నుంచి వస్తున్న ప్రయాణికులు పీఎన్‌బీఎసలో ప్లాట్‌ఫామ్‌ల దగ్గర వేచిచూసే పరిస్థితి ఏర్పడింది. దీంతో అ?ర్టీసీ అధికారులు ప్రయాణికులు అప్పటికప్పుడు ప్రత్యేక బస్సులు నడిపారు. హైదరాబాద్ - విజయవాడ, సికింద్రాబాద్ -విజయవాడ, బెంగళూరు- విజయవాడ, చెన్నై-విజయవాడ మధ్యన రైళ్లన్నీ కిక్కిరిసి నడుస్తున్నాయి.

## వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎం చేస్తా..

కాకినాడ జిల్లా పిఠాపురంలో సీఎం జగన్ వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తూ, దత్తపుత్రుడు అంటూ ధ్వజమెత్తారు.

మేనిఫెస్టోలో ఇచ్చింది అడ్డగోలు హామీలు అని తెలిసి కూడా, రైతన్నలను పొడవండి, పిల్లలను పొడవండి, అక్కచెల్లెమ్మలను పొడవండి, అవ్వాతాతలను పొడవండి అంటూ చంద్రబాబుకు దత్తపుత్రుడు కత్తి అందిస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి మనిషి రేపొద్దున ఎమ్మెల్యే అయితే ఎవరికి న్యాయం చేస్తాడు? ఎవరికి మేలు చేస్తాడు? అని ప్రశ్నించారు. "ఈ దత్తపుత్రుడ్ని నా అక్కచెల్లెమ్మలు నమ్మే పరిస్థితి ఉంటుందా? ఐదేళ్లకోసారి కార్లను మార్చినట్టు భార్యలను మార్చే ఈ మనిషి గురించి అందరూ ఆలోచించాలి. ఒకసారి జరిగితే పొరపాటు... రెండోసారి జరిగితే గ్రహపాటు... అదే మూడోసారి, నాలుగోసారి జరిగితే అలవాటు కాదా?

ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే అయితే రేపు ఏ అక్కచెల్లెమ్మ అయినా పని నిమిత్తం దత్తపుత్రుడ్ని కలిసే పరిస్థితి ఉంటుందా? ఇలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి వద్దకు ఎవరైనా వెళ్లి ఏ మహిళ అయినా పని అడగ్గలరా? ఈ దత్తపుత్రుడి గురించి ఇంకో విషయం కూడా చెబుతున్నా. ఈ దత్తపుత్రుడికి ఓటేసి గెలిపిస్తే, అతడు పిఠాపురంలో ఉంటాడా? ఈ దత్తపుత్రుడికి ఈ మధ్యనే జలుబు చేస్తే హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఈ పెద్దమనిషికి ఇప్పటికే గాజువాక అయిపోయింది, ఇప్పటికే భీమవరం అయిపోయింది... ఇప్పుడు పిఠాపురం!

ఇలాంటి వ్యక్తికి ఓటేస్తే న్యాయం జరుగుతుందా? మరో పక్క నా తల్లి (వంగా గీత) ఇక్కడుంది. నా తల్లి లాంటిది, నా అక్క లాంటిది. మీ అందరికీ చెబుతున్నా... మా తల్లిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించండి... ఆమెను డిప్యూటీ సీఎంగా చేసి ఈ పిఠాపురానికి పంపిస్తా... ఇదే నా మాట!

చివరగా మరొక్క మాట... చంద్రబాబు ప్రలోభాలకు మీరెవరూ మోసపోవద్దు. ఐదేళ్లు మీ బిడ్డ పాలన చూశారు. ఏ నెలలో అమ్మ ఒడి ఇస్తాను, ఏ నెలలో రైతు భరోసా ఇస్తాను, ఏ నెలలో చేయూత ఇస్తాను అని క్యాలెండర్ ఇచ్చి మరీ అమలు చేశాను.

చంద్రబాబు మాటలు నమ్మి వచ్చే ఐదేళ్లలో జరిగే మంచిని పోగొట్టుకోవద్దు. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలన్నా, అవ్వాతాతల పెన్షన్ ఇంటికే అందాలన్నా, నొక్కిన బటన్ల డబ్బులు మా అక్కచెల్లెమ్మలకు అందాలన్నా, పేదల భవిష్యత్ మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, మన చదువులు, మన బడులు బాగుపడాలన్నా, మన వైద్యం, మన వ్యవసాయం మెరుగుపడాలన్నా, ఇవన్నీ జరగాలంటే... ఫ్యాన్ గుర్తుకే మీరు ఓటేయాలి.

ఫ్యాన్ గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు... ఒక్కటి కూడా తగ్గేందుకు వీల్లేదు.... అందరూ సిద్ధమేనా?" అంటూ సీఎం జగన్ ఆవేశపూరితంగా ప్రసంగించారు.

## 75 ఏళ్లు నిండినా.. మోదీనే ప్రధాని

- మొదటి పేజి తరువాయి

"మోదీ మూడో టర్మ్ కూడా పూర్తిస్థాయిలో సేవలందిస్తారు. ఆయనతోనే దేశం సుభిక్షంగా ఉంటుంది. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపాలనేది మోదీ లక్ష్యం. కానీ, దేశాన్ని ముక్కలు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానించారు. శనివారం వికారాబాద్, వనపర్తి జిల్లా కేంద్రాల్లో జరిగిన బీజేపీ జనసభల్లో, హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అమిత్‌షా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కుటిలనీతికి పాల్పడుతోందని మండిపడ్డారు. "రిజర్వేషన్లను తొలగిస్తామని నేను పేర్కొన్నట్లు వీడియోను ఎడిట్ చేశారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి తప్పుచేశారు. శ్రీరామనవమి రోజు భద్రాచలంలో పట్టువస్త్రాలను సమర్పించే సంప్రదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆపేసింది. కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్, ఇండీ కూటమి నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. అమెరికా, ఇజ్రాయెల్ తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ చేసిన మూడో దేశం భారత్ మాత్రమే. అయితే.. భారత్ చేసిన సర్జికల్ స్ట్రైక్స్‌ను మనవాళ్లే(రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి) ప్రశ్నిస్తున్నారు. దేశంలోకి చొరబడేందుకు యత్నిస్తే ఊరుకునేదిలేదు. శత్రువు భూభాగంలోకి చొచ్చుకువెళ్లి మరీ.. దాడులు చేస్తాం" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలుంటే భయపడాలా? అని ప్రశ్నించారు. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలు, 370వ అధికరణ రద్దు, సర్జికల్ స్ట్రైక్స్‌ను ఇండీ కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారని, రోహింగ్యాలను ఆహ్వానిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఇక్కడ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకుండా అడ్డుపడుతోందని దుయ్యబట్టారు.

**రేవంత్-రాహుల్ ట్యాక్స్**

"సోనియాగాంధీ జన్మదినం రోజున రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అయితే.. సోనియా ఎన్నో పుట్టినరోజున ఆ హామీని నెరవేరుస్తారు? రైతులకు రూ 15వేల రైతు భరోసా, క్వింటా ధాన్యానికి రూ 500 బోనస్, మహిళలకు రూ.2,500 హామీలను ఎప్పుడు అమలు చేస్తారు?"

అని రేవంత్‌ను అమిత్‌షా ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. హైకమాండ్‌కు ఇచ్చిన హామీ మేరకు దేశవ్యాప్తంగా ఎన్నికల కోసం తెలంగాణ నుంచి వసూలు చేసి, పంపిస్తున్నారని విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ ఒక్కటై.. రాష్ట్ర ప్రజలపై ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ కూడా ఆర్ఆర్ ట్యాక్స్‌పై విమర్శలు చేసిన విషయం తెలిసిందే..! అయితే.. ఆర్ఆర్ అంటే ఏమిటో ఆయన వివరించలేదు. అమిత్‌షా మాత్రం ఆర్ఆర్ అంటే రేవంత్-రాహుల్ ట్యాక్స్ అని స్పష్టం చేశారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఏటీఎంలాగా మార్చుకుందని విమర్శించారు. కాళేశ్వరం మాదిరిగానే పాలమూరు-రంగారెడ్డి అవినీతి ప్రాజెక్టుగా మారిందన్నారు. రాష్ట్రంలో ముస్లింలకు అమలవుతున్న 4% రిజర్వేషన్లను రద్దుచేసే ధైర్యం ఉందా? అని సీఎంకు సవాల్ విసిరారు. రాష్ట్రంలో తమకు 10 కంటే ఎక్కువ సీట్లు వస్తే.. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రభుత్వాన్ని నడిపేది మజ్లిస్సేనని అన్నారు. "తెలంగాణ ఆవిర్భవించినప్పుడు మిగులు బడ్జెట్‌లో ఉంది. ఈ పదేళ్లలో రూ.లక్షల కోట్ల మేర అప్పు చేశారు. ఆ నిధులన్నీ ఎక్కడికెళ్లాయి? ఏం చేశారు?" అని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోందని ఆరోపించారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వలేదని, మధ్యంతర బెయిల్ మాత్రమే ఇచ్చిందని అమిత్‌షా గుర్తుచేశారు. దీనిని కేజ్రీవాల్ మరోవిధంగా అనుకుంటే అది ఆయన అమాయకత్వమే అవుతుందన్నారు.

## వైసీపీకి ఓటేయొద్దు

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఓటెయ్యొద్దని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. జగన్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ చేజేతులా గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. దేశం దాటి వెళ్లాలంటే న్యాయస్థానం అనుమతి కోరే వ్యక్తి మనకు ముఖ్యమంత్రా..? అని ప్రశ్నించారు. ప్రజల పాసు పుస్తకాలు, భూముల సర్వే రాళ్లపై.. 33 కేసులున్న వ్యక్తి ఫొటో ఎందుకని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాడంటే ఆ తప్పు ఎవరిదని ప్రశ్నించారు. వైసీపీ గూండా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజైన శనివారం పవన్ కల్యాణ్ కాకినాడ సభలో ప్రసంగించారు. అంతకుముందు ఉదయం పిఠాపురం నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. సినీనటుడు రామ్‌చరణ్‌తో కలిసి ప్రజలకు అభివాదం తెలిపారు. కాకినాడ బహిరంగ సభలో పవన్ ఇంకా ఏమన్నారంటే..

**రౌడీల చేతుల్లోకి వెళ్లనివ్వను..**

సోమవారం జరిగే ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మలుపుతిప్పేవి. అందుకే ప్రతిఒక్కరూ ఆలోచించి ఓటేయాలి. లేకపోతే భవిష్యత్తు దెబ్బతింటుంది. నేను ప్రజల కోసం ఆలోచించే వ్యక్తిని. మొన్న ఎన్నికల్లో ఓడినా నిలబడి ఉన్నానంటే దానికి కారణం.. నా నేల రౌడీల చేతుల్లోకి వెళ్లడం నాకిష్టం లేకపోవడమే. రాజకీయ నేరస్తులు కూర్చోబెట్టి మనకు సలహాలు చెప్పేవారయ్యారు. దేశం విడిచి వెళ్లాలంటే న్యాయస్థానానికి వెళ్లి అనుమతి తీసుకోవాల్సిన వ్యక్తి మనకు ముఖ్యమంత్రా..? 33 కేసులున్న వ్యక్తి ఫొటో ప్రజల పాసు పుస్తకాలు, సర్వేరాళ్లపై ఉండాలా..? భూహక్కు చట్టంతో సీఎం జగన్ రాష్ట్ర ప్రజల ఆస్తులను లాగేసుకోవాలనుకుంటున్నారు. అది అమలైతే అందరి ఆస్తులూ గాల్లో దీపాల్లా మారుతాయి. అందుకే వైసీపీకి ఓటెయ్యొద్దు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకపోతే మళ్లీ జగన్ వస్తారు. అందుకే అందరూ బలంగా నిలబడి వైసీపీని మట్టిలో కలపాలి. ప్రతి ఒక్కరు తమ కోపాన్ని ఓటు రూపంలో చూపాలి.

**ఇంకెంతకాలం భయపడి పారిపోతాం..**

ఈ ఎన్నికల్లో బాగా ఆలోచించి ఓటేయండి. ఐదేళ్ల జగన్ పాలన చూడండి. నిరంతరం జనంలో ఉండి పోరాడుతున్న నన్ను చూడండి. నాకు ఓటు వేయకపోయినా.. అధికారం లేకపోయినా నేనేం చచ్చిపోను. కానీ జనం బాధలు నన్ను రోడ్డుపైకి తీసుకొచ్చి ప్రజల ముందు నిలబెట్టాయి. మీరు వేసే ఓటు మీ భవిష్యత్తు కోసం. నేనేమీ గూండాలకు భయపడే వ్యక్తిని కాదు. అలాంటి వాడినే అయితే పార్టీ పెట్టే వాడినే కాదు. 2009లో అప్పటి సీఎం వైఎస్ బెదిరించినా భయపడలేదు. నా శ్వాస ఉన్నంతవరకు జనసేన నుంచి రెండు తెలుగు రాష్ట్రాల కోసం నిలబడతా. గత ఎన్నికలప్పుడు జగన్ అధికారంలోకి వస్తే ఎంత ప్రమాదమో అందరికీ చెప్పాను. ఎవరూ వినలేదు. సమాజం భయం గుప్పిట్లో ఇరుక్కుపోయింది. అందుకే భయం వదలండి. జగన్‌ను చూసి ఇంకెంతకాలం భయపడి పారిపోతాం. ధైర్యంగా ఎదుర్కోవాలి. ఈసారి ఓటుతో కూటమిని గెలిపించాలి.

**అన్నింటా పాదముద్రే..**

కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి అవినీతి భయంకరంగా ఉంది. గూండాగిరీతో అందరినీ బెదిరిస్తున్నాడు. పేకాట, గంజాయి మాఫియా నడిపిస్తున్నాడు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మట్టి, గ్రావెల్, సహజ వనరులపై ప్రతి దానిపైనా అతడి అవినీతి పాదముద్ర ఉంది. అడ్డగోలుగా సంపాదించాడు.

## తిరుమల వెళ్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న చంద్రబాబు

ఏపీలో ఇవాళ ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజు కాగా, ఈ ఎన్నికల్లో చివరి ప్రజాగళం సభను చంద్రబాబు చిత్తూరులో నిర్వహించారు. ఈ సభ ముగిసిన వెంటనే ఆయన తిరుమల వెళ్లారు. సంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారిని దర్శించుకున్నారు. చంద్రబాబుకు ఆలయ వర్గాలు తీర్థ ప్రసాదాలు అందజేశాయి.

చంద్రబాబు రాకతో ఆలయం వద్ద సందడి నెలకొంది. క్యూలైన్లలో ఉన్న భక్తులకు చంద్రబాబు అభివాదం చేశారు. కాగా, చంద్రబాబు తిరుమల పర్యటన నేపథ్యంలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం చంద్రబాబు రేణిగుంట ఎయిర్ పోర్టుకు బయల్దేరారు.

## మూగబోయిన మైకులు.. తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎన్నికల ప్రచారం!

- మొదటి పేజి తరువాయి

మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో వైన్ షాపులు బంద్ అయ్యాయి. లోక్ సభ ఎన్నికల క్రమంలో ఇవాళ (మే 11) సాయంత్రం 6 గంటల నుంచి మద్యం దుకాణాలు బంద్ అయ్యాయి. పోలింగ్ జరిగే మే 13వ తేదీ సాయంత్రం వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. కల్లు కంపౌండ్‌లు కూడా ఓపెన్ కావు. పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి ఓపెన్ అవుతాయి. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈసీ ఆదేశాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఇక తెలంగాణ నుంచి లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీ చేస్తున్నారు. అత్యధికంగా సికింద్రాబాద్ లో 45 మంది, ఆదిలాబాద్ లో అత్యల్పంగా 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే .. 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది తలపడుతుంటే 175 అసెంబ్లీ స్థానాలకు 2387మంది పోటీలో నిలిచారు.

## ఏపీ ప్రజల ఆశీర్వాదాలు కూటమికే

- మొదటి పేజి తరువాయి

ఈ రోడ్ షోలో నడ్డా మాట్లాడుతూ, ఏపీలో మాఫియాలదే రాజ్యమని అన్నారు. ఇసుక, మద్యం, భూ మాఫియాలు నడుస్తున్నాయని విమర్శించారు. ఏపీ ప్రజల ఆశీర్వాదాలు ఎన్డీయే కూటమికేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని తెలుస్తోందని అన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరమని, ప్రధాని మోదీ తిరుపతిని ఐటీ నగరంగానూ అభివృద్ధి చేస్తారని నడ్డా స్పష్టం చేశారు. దేశాభివృద్ధి కోసం మోదీ ఎంతో శ్రమిస్తున్నారని, తిరుపతి ఐటీ నగరంగా రూపుదాల్చితే ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు.

భూమన కుటుంబానికి డబ్బులు ఇస్తేకానీ పనులు జరగడంలేదు: నారా లోకేశ్

తిరుపతి రోడ్ షోలో నారా లోకేశ్ మాట్లాడుతూ, తిరుపతిలో ఎటు చూసినా భూ దందాలు, కబ్జాలేనని ఆరోపించారు. ఇక్కడ ఏ పని జరగాలన్నా భూమన కుటుంబానికి డబ్బులు ఇచ్చుకోవాల్సిందేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి, ఇతర రాయలసీమ ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తీసుకువచ్చామని వివరించారు. కానీ జగన్ నిర్వాకంతో ఉన్న పరిశ్రమలు పారిపోతున్నాయని, కొత్త కంపెనీల జాడే లేదని లోకేశ్ మండిపడ్డారు. జగన్ రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు.

## నా మీద తిట్లు.. దేవుడి మీద ఒట్లు తప్ప మరేం లేదు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. చిల్లర రాజకీయాలకు ఇచ్చినంత ప్రాధాన్యతను ప్రజా కార్యక్రమాలకు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణలోని ప్రజలంతా ఎంతో ఆగ్రహంగా ఉన్నారని... లోక్ సభ ఎన్నికల్లో ప్రజాగ్రహం వెల్లువెత్తుతుందని, కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెపుతారని జోస్యం చెప్పారు. ప్రజాగ్రహం కాంగ్రెస్ పార్టీని ముంచేస్తుందని అన్నారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో రాకరాక అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పిచ్చి పనులు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రం దివాలా తీసిందని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని... అలా చెపితే ఆ రాష్ట్ర ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని చెప్పారు. ఇది రాష్ట్ర దీర్ఘకాల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా వీరు స్వల్ప రాక్షసానందం పొంది ఉండొచ్చని చెప్పారు.

రాష్ట్రం ఏర్పడిన కొత్తలో తెలంగాణ ధనిక రాష్ట్రమని తాను ప్రకటించానని... అదే విషయాన్ని బీఆర్ఎస్ పాలనలో రుజువు చేశామని కేసీఆర్ తెలిపారు. బంగారు తెలంగాణ అని చెపుతూ... ఆ దిశగా తాము అడుగులు వేశామని చెప్పారు.

రైతు రుణ మాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ నిలదీశారు. ఆగస్ట్ 15న రైతు రుణమాఫీ చేస్తామని రేవంత్ చెపుతున్నారని... ఏ ఆగస్టు 15వ తేదీకి రైతు రుణమాఫీ చేస్తారో చెప్పాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మీద తిట్లు, దేవుళ్ల మీద ఒట్లు తప్ప కాంగ్రెస్ పాలనలో ఏం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వ్యవసాయ రంగానికి శాపంగా మారిందని చెప్పారు.

## పదేళ్ల నిజం కేసీఆర్ పాలన.. పదేళ్ల విషం నరేంద్ర మోదీ పాలన

పదేళ్ల నిజం కేసీఆర్ పాలన, పదేళ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గత పదేళ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని ఆయన నిలదీశారు. ఐదేళ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా? కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర నిధులు తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోలో ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. బీజేపీ అగ్రనేత అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా? అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందన్నారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చిందా? అని ప్రశ్నించారు.

రూ. 500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైంది? అని ఆయన నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని కేటీఆర్ అన్నారు.

వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని తెలిపారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ మనకు అవసరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# బీజేపీని గెలిపిద్దాం... దేశాన్ని అభివృద్ధి చేసుకుందాం: భత్తుల జంగయ్య గౌడ్





**చౌటుప్పల్. మే11.న్యూస్ ఇండియా.** బిజెపిని గెలిపించి దేశాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ అన్నారు. శనివారం పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... బిజెపి హయాంలోనే రైతు ఆదాయం రెట్టింపు అయినదని అన్నారు. కరోనా కష్టకాలంలో నరేంద్ర మోడీ
కరోనా వ్యాక్సిన్ ఫ్రీగా ఇచ్చి దేశ ప్రజల ప్రాణాలు కాపాడాలని గుర్తు చేశారు.
ఉచిత బియ్యాన్ని అందించి అట్టడుగు ప్రజల ఆకలి తీర్చిన్నారు. దేశం యావత్తు
విశాలమైన నాలుగు, ఆరు లైన్ల రోడ్లు వేసి రవాణా మార్గాన్ని సుగుమం చేశారని అన్నారు.
రైతులకు ఎరువులు అందుబాటులో తెచ్చి అవసరానికి అందించారని,
గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చారని గుర్తు చేశారు.
గ్రామపంచాయతీ అన్ని శాఖల సిబ్బందికి నెలసరి జీతాలు,
వైకుంఠధామాలు, రైతువేదికలు , అంగన్వాడికూల్ బిల్డింగ్ , పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు.
పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడమే కాక
ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదవారికి 10 లక్షల రూపాయల ఉచిత వైద్యం అందించి ప్రధాని ఆదుకున్నారని అన్నారు.
గ్రామపంచాయతీ బిల్డింగులు, స్కూల్ భవనాలు నిర్మాణాలు,
పేద వాళ్లకు 125 రూపాయలకే కరెంటుపోల్ వైరు,మీటరు,బల్బు,స్విచ్ బోర్డు ఏర్పాటు చేశారన్నారు.
కిసాన్ సమాన్ నిధి ద్వారా ప్రతి రైతుకు 6000 లు పెట్టుబడి అందించి ఆదుకున్నారని,
దేశంలో ఫారెస్ట్ భూములు చుట్టూ సెక్యూరిటీ గోడ నిర్మించి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడారని అన్నారు.
మతసామరస్యాన్ని కాపాడి ఎక్కడ అల్లర్లు తీవ్రవాదం ఉగ్రవాదం లేకుండా చేసి దేశ రక్షణకు నడుం బిగించారన్నారు.
500 సంవత్సరాల పైబడి పోరాడి లక్షల ప్రాణాలర్పించిన రామాలయ నిర్మాణ సమస్యను సున్నితంగా పరిష్కరించి రామాలయం నిర్మించడమే కాక,
త్రిబుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలలకు రక్షణగా ఉండి వారిని కాపాడరని గుర్తు చేశారు,
370 ఆర్టికల్ రద్దు చేసి అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాశ్మీర్లో అమలు చేసి, త్వరలోనే
ఎస్సీ వర్గీకరణ పూర్తిచేస్తున్నందుకు నరేంద్ర మోడీని మనం గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.
ప్రపంచంలో భారత్ ను విశ్వ గురువుగా చేసే ప్రయత్నంలో నిస్వార్థ పాలన అందిస్తున్నందుకు,
రోజుకు 18 గంటలు ఏ ఒక్కరోజు సెలవు లేకుండా పది సంవత్సరాల పాలన అందించినందుకు,
మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్ కల్పించినందుకు బిజెపికి ఓటు వేసి గెలిపిద్దాం అన్నారు.
దేశంలో 24 గంటల విద్యుత్ నిరంతరాయంగా అందిస్తున్నందుకు,
వ్యక్తిగత ఇంటి నిర్మాణానికి 2 లక్షల 50 వేలు అందించినందుకు,
పల్లె ప్రాంతంలో గ్రామీణఉపాధిహామీ ( కరువు పని ) ద్వారా 100 రోజులు పని కల్పించినందుకు నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.
చిరు వ్యాపారులకు ముద్రలోను,
చదువుకున్న విద్యావంతులకు స్వయం ఉపాధి ద్వారా అనేక ఉద్యోగాలు,
నిత్యవసర సరుకులు ధరలు నిలకడగా ఉంచినందుకు,
పూర్తి మెజార్టీ ఉన్నా ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలను రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు.
కేంద్ర మంత్రివర్గంలో మహిళలకు ఎస్సీ,ఎస్టీ బీసీలకు పెద్దపీట వేసినందుకు,
ఇలా అనేక అభివృద్ధి పలాలు అట్టడుగు ప్రజలకు అందించిన
నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. రేపు పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలంటే రామ రాజ్యం రావాలి.. బిజెపి గెలువాలి..!

- బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్.



**రుద్రంగి, మే11, న్యూస్ ఇండియా ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కోసం భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ...
గత నెల రోజులుగా బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం గడప గడప ప్రచారం నిర్వహించాం అని అన్నారు. ప్రజల్లో మోడీ పట్ల మంచి స్పందన ఉందని,దేశంలో ప్రధానిగా మోడీ,కరీంనగర్ లో బండి సంజయ్ ని ప్రజలు గెలుపించుకుంటారని అన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ... బూత్ స్థాయి లో చాలా కష్టపడ్డం , మోడీ సంక్షేమ పథకాలు ను,కరీంనగర్ పార్లమెంటు పరిధిలో సంజయ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది అని అన్నారు. ప్రజల కష్టాలను తెలిసిన వ్యక్తి బండి సంజయ్ అని,ప్రతి ఒక్కరి కష్టాల్లో అండగా ఉండే ప్రజా పోరాట యోధుడు బండి సంజయ్ అని,గత 5 ఎన్నో పోరాటాలు చేశారు.అలాంటి నాయకుడి నీ ఓడగొట్టడానికి కాంగ్రెస్, బి ఆర్ యస్ లు కుట్రలు చేస్తూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ముస్లిమ్ లు అందరూ ఒక్కటి అయ్యి సంజయ్న్ని ఒడగొట్టలని పిలుపునిస్తున్నారనీ దానికి బదులుగా హిందువుల ఐక్యత గా సంఘటితంగా చూపించే సమయం ఆసన్నమైంది అని,మే 13 న జరిగే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కి అత్యధిక సంఖ్యలో ఓటు వేస్తారని, బండి సంజయ్ నీ ఎంపీ గా,మోడీ ప్రధానిగా మరో మారు ఎన్నుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పడాల గణేష్,అల్లూరి రవీందర్,గడ్డం రవీందర్,బోయినీ రాజు,మీసాల రవీందర్, నెవూరి కిషన్, పండుగు గంగాధర్,పడాల నరేష్, మ్యాకల శ్రీకర్,కంటే నవీన్,మొగుళ్ళ శ్రీహరి,మోతే నితిన్,బొబ్బిలి గణేష్,బాల కిషన్ రావు, అక్కేన పల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- రైతులకు వరికి ఇస్తానన్న రూ.500 బోనర్ ఇవ్వలి
- టేక్మాల్ తాజా మాజీ సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్



**న్యూస్ ఇండియా (టేక్మాల్ ప్రతినిధి జైపాల్ మే 11)** మెదక్ జిల్లా మండల కేంద్రంలో గత రెండు రోజులుగా ఈదురుగాలులతో టేక్మాల్ మండల కేంద్రంలో అకాల వర్షం కురిసింది రైతులు కొనుగోలు సెంటర్లలో గత 10, 15 రోజులుగా ఆరబోసినటువంటి వడ్లు తడిసినవి కొనుగోలు సెంటర్లో ఆరబోసుకొని జోకే సమయానికి వర్షాలు రావడంతో వడ్లు తడవడం జరిగింది అందుకు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఆని మాజీ సర్పంచ్నాయికోటి సుప్రజ భాస్కర్ కొరినరు కావున ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న ప్రభుత్వం కొనుగోలు సెంటర్ నిర్వాహకులకు వెంటనే వడ్లను కొనుగోలు చేసి ఈ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము అదేవిధంగా ప్రభుత్వం చెప్పినటువంటి వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామన్నారు ఆ బోనస్ ని ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం టేక్మాల్ మాజీ సర్పంచ్ సుప్రజ భాస్కర్ కోరినరు

## చామల గెలుపుకై పులిగిల్ల గ్రామంలో భారీ ర్యాలి



**వలిగొండ మే 11 న్యూస్ ఇండియా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి ఆధ్వర్యంలో పులిగిల్ల గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కోలాటం ఆటపాటలతో డీజే పాటలతో మహిళలు ముందు నడిచారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా హస్తం గుర్తుపై ఓటు వేసి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి పల్సం భాస్కర్, పైళ్ళ శేఖర్ రెడ్డి, భోగ రమేష్, జక్క దామోదర్ రెడ్డి, దయ్యాల శ్రీశైలం, సంఘపాక మధు, బుగ్గ మనోజ్ కుమార్,కంచి రాములు, బుగ్గ కృష్ణ కూరపాటి శ్రీను పర్వతం రాజు, ఎస్.కె ఇక్బాల్ పాషా తదితరులు పాల్గొన్నారు

## కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు




**డోర్నకల్ మే 11 న్యూస్ ఇండియా ప్రతినిధి:-** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ,గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమ.. రామయ్యా ,మాట్లాడుతూ.. ఉయ్యాలవాడ గ్రామన్నికి చెందిన కొంతమంది, కాంగ్రెస్ పార్టీ కండువాను ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, మరియు ఇతర రాష్ట్ర నాయకులు ఎవరు కూడా పార్టీలోకి ఆహ్వానించలేదని, సొంతంగా కాంగ్రెస్ కండువా కపుకొని నిను కూడా కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రజలను తప్పు తొవ్వ పట్టిస్తున్నారని, నున్నా రమణ చేసిన భూకబ్జాలు , అమాయక ప్రజల నుంచి లాక్కున్న భూములు వెలుగులోకి వస్తాయని, పార్టీని అడ్డుపెట్టుకుని చలామణి కావాలని చూస్తున్నారని, కొంతమంది బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబందం లేదని, హనుమ , రామయ్యా తెలిపారు, ప్రజలు ఆందోళన చెందుద్దని పేర్కొన్నారు ..

## అవుతాపురం గ్రామంలో బైక్ ర్యాలీ గా నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.







**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి ,గుండెపుడి చైతన్య శర్మ:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అవుతాపురం గ్రామంలో బైక్ ర్యాలీ గా వెళ్లి వరంగల్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా మారేపల్లి సుధీర్
కుమార్ కారు గుర్తుకే ఓటు వేయాలని అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో కేసిఆర్ నాయకత్వాన్ని గెలిపియ్యాలి జరగబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజాటీతో గెలిపించాలని కోరడం జరిగింది
ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పి కృష్ణమూర్తి యూత్ నాయకులు పిండి పోలు రవి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బెల్లంకొండ సోమనర్సయ్య కోట అశోక్
బొమ్మరమైన కొమురయ్య కాసోజు నరసింహా చారి కమ్మగాని అశోకు అక్బర్ యాకుబ్ పాషా వీరస్వామి దిలీప్ కమల సుధాకర్ గద్దల కొమురయ్య, గద్దల ఎల్లయ్య, గద్దల వెంకన్న, గద్దల యాకుబ్, గద్దల శోభన్ ఆలేటి నరేష్ %దీ=ా% కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కు భారీ మెజార్టీతో గెలిపించాలి.



**డోర్నకల్ మే 11 న్యూస్ ఇండియా ప్రతినిధి:-** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ప్రతి ఇంటింటికి మరియు ఉపాధిహామీ కూలీల వద్ద వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి కవిత కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు ఈ కార్యక్రమంలో అజ్మీర బాల్య, మహేష్, మోహన్, రవి, పర్తి, జగ్గయ్య, రవి, రామకోటి, బాలు, సూర్య, శ్రీను, వెంకన్న, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ ఎంపీ గా బి.సి బిడ్డ కాసానిజ్ఞానేశ్వర్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించండి.



( శేరిలింగంపల్లి న్యూస్ ఇండియా తెలుగు మే 12) చేవెళ్ళ పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు గుర్ల తిరుమలేశ్ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. బహుజనుల హక్కుల కోసం పోరాడిన ఏకైక వ్యక్తి జ్యోతి రావు పూలే వారసుడు తెలంగాణలో ఒకే ఒక వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లాంటి సేవాభావం కలిగినటువంటి వ్యక్తికి శేరిలింగంపల్లి సెగ్మెంట్ లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్ల ను అయన ఈ సందర్భంగా అభ్యర్డించారు.

## అవతాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు






న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి ,గుండెపుడి చైతన్య శర్మ ఆవుతాపురం గ్రామ వాసులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు అవుతాపురం గ్రామంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతురాలు డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా అవుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మంజుల సుధాకర్ ఓటర్లను కోరారు

ఇందులో భాగంగా అవుతాపురం కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచి మంజుల సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున అవుతాపురం గ్రామంలో గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది

## రైతును రాజు చేయాలని రాహుల్ గాంధీ లక్ష్యం.


- రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టిందే కాంగ్రెస్
- ఒకేసారి రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే
- పేద ప్రజల అభ్యున్నతకే రాష్ట్ర ప్రభుత్వం 6, కేంద్ర ప్రభుత్వం 5 గ్యారెంటీలు అమలు.




న్యూస్ ఇండియా పెబ్బేరు.దేశంలోని రైతులను రాజులాగా చూడాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ లక్ష్యంతో గతం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టులను నిర్మాణం, ఒకేసారి రైతు రుణమాఫీ చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుడు అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి నిర్వహించిన రోడ్డు షో లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుడు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆరు గారెంటీలు 100 రోజులలో అమలు చేయడంతో పాటు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం, వ్యవసాయానికి నీలిచ్చేందుకు రాష్ట్రంలో మిగిలిన ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయడంతో పాటు ఒకేసారి రైతు రుణమాఫీ, అలాగే కేంద్రంలో ఐదు గ్యారెంటీలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి ఎంతో కృషి చేస్తారని గుర్తుకు చేశారు. అలాగే వనపర్తి నియోజకవర్గానికి రైల్వే మార్గం, నవోదయం, త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసి పెబ్బేరు ను నియోజకవర్గాన్ని, 30 పడకల ఆస్పత్రి నిర్మాణం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

పరేలుగా పాలించిన కేంద్ర , రాష్ట్ర బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఊసే లేదని ప్రజల సమస్యలు పట్టించుకోకుండా మిగిలిపోయిన ప్రాజెక్టుల నిర్మాణాల పేర్లతో రూ.కోట్లు సంపాదించు కోవడం జరిగిందని ఆరోపించారు. దేశంలో మతాల పేర్లతో కులాలకు చిచ్చు పెట్టి పాలించే ప్రభుత్వాలు కావాలా అన్ని వర్గాలను సమానంగా చూసే కాంగ్రెస్ ప్రభుత్వం కావాల్నా ప్రజలు తీసుకొని హస్తం గుర్తుకు ఓటు వేసి కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీ తో ఎంపీగా గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆయన కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని పూర్తి చేసి ఆగస్టు 15 వరకు ఒకేసారి రైతులకు రూ. రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. అనంతరం రోడ్డు షో లో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శంకర్ ప్రసాదు, శ్రీనివాస్ గౌడ్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఏరియాలో ప్రధాన పార్టీల రిజర్వేషన్ రగడ...!




న్యూస్ ఇండియా తెలుగు మే 12 (బయ్యారం రిపోర్టర్ కేస మునీందర్)మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాలున్నాయి ఇల్లెందు, డోర్నకల్, భద్రాద్రి, మహబూబాద్ ములుగు పినపాక, నర్సంపేట ఉన్నాయి.వీటిలో సుమారుగా ఓటర్లు 14 లక్షల 76 వేల ఓటర్లు ఉన్నారు. గిరిజనులు 40 శాతం ఓటర్లు ఉండగా, గిరిజనేతరుల 60 శాతం వరకు ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా జీవిస్తున్నారు.17 వ, లోక్ సభ ఎన్నికలు నేపథ్యంలో ప్రధాన పార్టీ లు కాంగ్రెస్ , బిజెపి మధ్య ఎన్నికల ప్రచారంలో రిజర్వేషన్ రగడ ప్రజలలో చర్చనీయాంశం గా మారింది.బిజెపి జాతీయ నాయకులు అమిత్ షా రిజర్వేషన్ తొలగిస్తాం అన్నారని, దీనిపై కౌంటర్ కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి తదితర నాయకులు రిజర్వేషన్ లపై ఒకరిపై ఒకరు ఆరోపణల పర్వం సోషల్ మీడియా లో ఎలక్ట్రానిక్ మీడియా లో రావడంతో ఏజెన్సీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కావడంతో రిజర్వేషన్ తొలగింపు,కొనసాగింపు స్తానిక నియోజకవర్గ ప్రజలలో చర్చనీయాంశం గా మారింది.

రిజర్వేషన్ యథావిధిగా ఉండటం వలన ఈ ప్రాంత గిరిజనేతరులు అనేక ఇబ్బందుల మధ్య జీవనం కొనసాగిస్తున్నారు.

**ఏజెన్సీ చట్టం ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం జరిగిందా...!**

1969 సం,,లో అప్పటి ప్రభుత్వం 1/70 యాక్టు, ఏజెన్సీ చట్టాలు పాలకులు తమ ఓట్లకు అనుకూలంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే కాగితాలపై ఈ చట్టాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. 1969 సం,, వరకు ఇల్లందు నియోజకవర్గంలో బయ్యారం,గార్ల ఉమ్మడి వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉండేది.ములుగు, నర్సంపేట కూడా వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉండేవి, భద్రాచలం , పినపాక నియోజకవర్గం లు ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉండేవి.నేతల అప్పటి ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం నియోజకవర్గం పునర్ విభజన లో పేరిట ఒక నియోజకవర్గం లో మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలో కి జొప్పించారు, అదేవిదంగా అసెంబ్లీ నియోజకవర్గం లో మండలాలు ఒకే ప్రాంతంలో ఉండవలసి ఉండగా రెండు నుండి మూడు జిల్లాల పరిధిలో కి గజీ ,బిజిగా ప్రవేశ పెట్టడం జరిగింది.ప్రజా అనుమతి లేకుండా నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనితో పరిపాలన పరంగా ఎన్నికల్లో గెలుపొందిన నేతలు అనేక ఇబ్బందుల పడుతున్నారు.గతంలో ఏజెన్సీ పరిదిలో లేని మైదాన ప్రాంతాల మండలంలను ఏజెన్సీ నియోజకవర్గాలలో బలవంతంగా కలుపబడి నట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనితో గిరిజన చట్టాలతో 54 సం,,లుగా ఈ ప్రాంతంలో నివసించే గిరిజనేతరుల రిజర్వేషన్ చట్టాలతో అనేక ఇబ్బందుల పడుతున్నట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి.

**రిజర్వేషన్ రగడలో గెలిచేది ఎవరు..! ఓడిపోయేది ఏపార్టీ...!**

నేతలు రిజర్వేషన్ కుల ,మత ప్రాతిపదికన కాకుండా జనాభా ప్రాతిపదికన,గతంలో ఏ ప్రాంతం నుంచి ఏప్రాంతానికి కలుప బడినాయి అనే అంశాలు 17 పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గం లలో ని ప్రజలలో చర్చనీయాంశం గా మారాయి.ఈ విషయాలు కాంగ్రెస్ పార్టీ కి గిరిజనేతరులు ఓటు బ్యాంకు కు గండి పడే అవకాశాలు ఉన్నాయి, ఏజెన్సీ ఏరియాలో ఎస్టి రిజర్వుడు స్తానాలుగా ఎంపికైన ఆ స్థానంలో పోటీచేసే ఎస్టి అభ్యర్థులు ప్రధాన పార్టీ బిజెపి పార్టీ రిజర్వేషన్ తీసివేస్తుందన్న ప్రచారం కాంగ్రెస్ ప్రతి పక్షం ప్రచారం ఊపందుకోవడంతో ఆపార్టీ వైపు గిరిజనేతరుల ఓటు బ్యాంకు దగ్గర అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఏజెన్సీ చట్టాలు తొలగించాలని గిరిజనేతరులు అత్యున్నత న్యాయస్థానం ముందు అనేక కేసులు పెండింగ్ లో ఉండటం గమనార్హం...

**ఏజెన్సీ లో గిరిజనేతరుల ఓటు బ్యాంకు ఎవరి చెంతకు..!**

ఏది ఏమైనా ఈనెల 13 జరుగవలసిన ఎన్నికల లో గిరిజనేతరుల ఓటు బ్యాంకు ప్రధాన పార్టీ అభ్యర్థుల గెలుపు,ఓటములు ఆధారపడి ఉంది.వచ్చే జూన్ 4 మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ంలో ఎవరు గెలుపొందుతారో వేచి చూడాలి..మరీ

## హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి.,...ఎంపి అభ్యర్థి బలరాం నాయక్



న్యూస్ ఇండియా తెలుగు మే 12 (బయ్యారం రిపోర్టర్ కేస మునీందర్) మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ మండల కేంద్రము లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ లో బలరాం నాయక్ మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొరారు.,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే నన్ను రాళ్లతో కొట్టండని భావోద్వేగంతో ప్రసంగిస్తూ ఓటర్లను తనకు ఓటు వెయ్యాలని పిలుపునిచ్చారు.బయ్యారం పెద్ద చెరువు, కాలువలు అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని , కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు.బిజెపి మోసపూరిత మాటలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు పలుకడం పై మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూలమధూకర్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారం పెద్ద చెరువు, తులారం ప్రాజెక్టు కాలువల మారమ్మతులు చేపించే బాధ్యత మాది అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీ గెలిపిస్తే బలరాం నాయక్ కేంద్ర మంత్రి అయ్యే అవకాశం ఉంది,బలరాం నాయక్ కు ప్రజలంతా ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు, ఇండియన్ కూటమి అధికారం లోకి రాగానే ప్రతి మహిళా అకౌంట్ లో లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు, అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తుంది,ప్రజలందరికి ఫ్రీ కరెంట్, గ్యాస్ సప్సిడీ కూడా ఇస్తున్నా పార్టీ కాంగ్రెస్ పార్టీ, రైతు బందు, ఉచిత బస్ సౌకర్యం కూడా మన కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుంది, అదేవిదంగా 13 వ తారీకు నాడు ప్రజలు పెద్ద ఎత్తున ఎలక్షన్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## వల్మిడి గ్రామంలో ఇంటింట ప్రచారంలో పాల్గొన్న వల్మిడి బి, ఆర్,ఎస్ పార్టీ కార్యకర్తలు.



న్యూస్ ఇండియా:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు వల్మిడి గ్రామంలో వివిధ కాలనీలలో గడప గడప కు వెళ్లి వరంగల్ పార్లమెంటు బి, ఆర్,ఎస్ పార్టీ అభ్యర్థి డా"మారేపల్లి సుధీర్ కుమార్గారి కారు గుర్తుకే ఓటు వేయాలని..

అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే రాష్ట్రంలో కేసిఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని,అందుకుగాను..

తేది 13/05/2024 రోజున.

జరగబోయే ఎంపీ ఎన్నికల్లోబి, ఆర్,ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గారి కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజాటీతో గెలిపించాలని కోరడం జరిగింది..

ఈ కార్యక్రమంలో వల్మిడి గ్రామబి, ఆర్,ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు,యూత్ నాయకులు,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది..

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి గుండెపుడి చైతన్య శర్మ కోరిపల్లి గ్రామంలో ప్రజా గొంతుక రిపోర్టర్ తాళ్లపల్లి నవీన్ సోమవారం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు స్థానిక సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు అనంతరం మాజీ సర్పంచ్ విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి మాట్లాడుతూ జర్నలిస్టు నవీన్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుంది కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది వచ్చిన మేము తోడుగా ఉంటామని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరుట్ల వెంకటరెడ్డి మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి ముజీవుద్దీన్ గ్రామ కార్యదర్శి ఎడ్ల చిరంజీవి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర వెంకన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏం నవీన్ యాకన్న యాదిరెడ్డి అనిల్ ఎండి యాకూబ్ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# పాలకుర్తి గడ్డలో ఇసుకస్తే రాలానంత జనం

# జనసంద్రమైన పాలకుర్తి చౌరస్తా.

- జన నాయకుడికి అండగా కదిలిన ప్రజలు మార్పుతో మోసపోయామని ఈసారి కారుకే తమ ఓటు అని గొంతెత్తి మరి చెప్పిన ప్రజానీకం మన %దీ=ూ% పార్టీ సభ్యులకు విజ్ఞప్తి :
- కాంగ్రెస్, బిజెపి మోసపూరిత పార్టీలు.
- ఢిల్లీలో తెలంగాణ హక్కులు కాపాడాలంటే బీఆర్ఎస్ గెలవాలి.
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



పాలకుర్తి మే 11(న్యూస్ ఇండియా ప్రతినిధి కోల రాము )
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు వరంగల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారు, ఏమ్మెల్సీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి ...

బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతులను పార్లమెంట్ కు పంపిద్దామని, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

- కాంగ్రెస్ మహిళలకు 2500 ఇచ్చిందని రాహుల్ గాంధీ అంటున్నాడు.
- 2500 తీసుకున్న వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి , రానివారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయండి,100 కాదు 200 రోజులైనా హామీలు అమలు కాలేదు. కాంగ్రెస్ వాళ్లు దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారు.
- కెసిఆర్ గారు ఉన్నప్పుడు రైతులకు 24 గంటల కరెంట్ అందించారు. కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలు మొదలయ్యాయి,సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మోసం చేశాడని ధ్వజమెత్తారు. ప్రతి సభ్యుడు నేనే ఎంపీ అభ్యర్థిగా పని చేయాలి.
- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి %ఖజ=% గారి నాయకత్వంలో గ్రామాలు వెలుగులోకి వచ్చాయి, రైతులు బాగుపడ్డారు, వ్యవసాయం పండగ అయ్యింది.
- వెనుక పడిన వర్గాలు వెలుగులోకి వచ్చినాయి
- %దీ=ూ% పార్టీ సభ్యులు ప్రతి ఒక్క ఇళ్ళు ఇళ్ళు తిరిగి మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి.
- %ఖజ=% గారు చేసిన ప్రతి పని ప్రతి ఒక్క ఓటరుకు తెలిసేలా ప్రచారం చేయాలి. గతం లో మంచిగా ఉన్న రాష్ట్రం ఈ నాలుగు నెలల లోనే ఎలా కింద మీద అయ్యిందో వివరించాలి.
- ఈ కాంగ్రెస్ పార్టీ చేసిన అవాస్తవ వాగ్దానాలను తిప్పి కొట్టి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి.
- %దీ=ూ% పార్టీకి ఓట్లు వేయించి మన అభ్యర్థి ని గెలిపించే బాధ్యత మీది. %దీ=ూ% తెలంగాణ గళం, తెలంగాణ దళం
- %దీ=ూ% గెలిస్తేనే కాంగ్రెస్ గారంటీలను అమలు చేయిస్తుంది, %దీభ్రీ% కూడా తెలంగాణ కు అన్యాయం చేస్తే నిలదీస్తుంది
- పాలకుర్తి ప్రజలను చూస్తే నాకు దుఃఖం వస్తుంది
- పాలకుర్తి నీ అభివృద్ధి చేస్తే నన్ను ఓడించారు
- %దీ=ూ% కార్య కర్తల జోలికి వస్తె కాంగ్రెస్ వారిని ఉరికిస్తం
- బీజేపీ ,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేస్తే మురికి కాలువలో వేసినట్లే
- కడియం శ్రీహరి నీకు రాజకీయ భిక్ష పెట్టింది నేను
- ఆరోరి రమేష్ అవినీతి పరుడు,భూ కబ్జా దారుడు
- ఇక్కడి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఏడ్పి ప్రజల సానుభూతి తో పాలకుర్తి లో గెలిచింది
- రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చింది కేసిఆర్
- తండాలను పంచాయతీలుగా చేస్తే నన్ను ఓడించారు
- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నా శిష్యుడే
- అబద్దాల కోరు,మోస గాడు రేవంత్ రెడ్డి
- కేసీఆర్ 200 రూపాయల పెన్షన్ ను 2000 రూపాయలు చేసిండు
- రైతులకు రుణ మాఫీ రెండు లక్షలు
- ఆరు నెలల్లోపే రేవంత్ రెడ్డి సర్కార్ కూలిపోతుంది
- ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలం అయిన ఎమ్మెల్యే లను ఊళ్ళల్లో తిరుగనియ్యకండీ
- మా పార్టీ కార్యకర్తల్ని ఇబ్బందులకు గురి చేస్తే నేనే పోలీస్ స్టేషన్ కు వచ్చి ధర్నా చేస్తాను
- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అధికారులు చిత్త శుద్ధి తో పని చేయాలి

అన్ని సర్వే లు మనకే మద్దతు గా ఉన్నాయి
%దీ=ూ% పార్టీ నాయకులకు అండగా ఉంటా
పాలకుర్తి గడ్డ దయాకర్ అడ్డా
నాకు నామినేటెడ్ పదవి వద్దు నేను మళ్ళీ పాలకుర్తి నుండి పోటీ చేసి ఎమ్మెల్యే గా గెలిచి వస్తాను
పాలకుర్తి ప్రజలార ఒక్క సారి ఓటు వేసే ముందు ఆలోచించండి...
ఈ ఎన్నిక రాజకీయ ద్రోహులకు ఒక నిఖార్సైన తెలంగాణ ఉద్యమ కారుడికీ మధ్య జరుగుతుంది
ప్రతి కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ కుమార్ కు పాలకుర్తి నుండి భారీ మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు...

## ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి గుండెపుడి చైతన్య శర్మ :అవుతాపురం గ్రామంలో గద్దల మైసమ్మ 80 మరణించిన వార్త తెలవగానే మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గద్దల మైసమ్మ పార్థివ దేహాన్ని చూసి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేసిన మన గొప్ప నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇందులో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు పి కృష్ణమూర్తి యూత్ నాయకులు పిండిపూలు రవి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బెల్లంకొండ సోమనర్సయ్య కోట అశోక్
బొమ్మరమైన కొమురయ్య కాసోజు నరసింహ చారి కమ్మగాని అశోకు అక్బర్ యాకుబ్ పాషా వీరస్వామి దిలీప్ కమల సుధాకర్ గద్దల కొమురయ్య, గద్దల ఎల్లయ్య, గద్దల వెంకన్న, గద్దల యాకుబ్, గద్దల శోభన్ ఆలేటి నరేష్ %దీ=ూ% కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గేరు మార్చిన్న కారు ఇంటి ఇంటి ప్రచారంలో గులాబీ జోరు

(రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ రిపోటర్ పగడాల శ్రీశైలం )మాడ్గుల్ మండల్ ఇర్విన్ గ్రామ పంచాయతీ లో శనివారం నగర్ కర్నూల్ బిఆరెస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం గడప గడపకు కారు గుర్తుతో బిఆరెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు బిఆరెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఇచ్చినా పథకాలు ఏవి ప్రజలకు అందడం లేదని ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారాని కాంగ్రెస్ నాయకుల మాటలు ఇప్పుడు ఎవ్వరు నమ్మెటట్టు లేరను ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఓటర్లకు విరాంచారు ఈ ప్రచార కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్య ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య మాజీ



వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం తుప్పలయ్య కొప్పుల శివరాజు బిఆరెస్ నాయకులు పబ్బు యాదయ్య జర్జీ రెడ్డి జెల్ల శేఖర్ అల్లాజీ బెల్లంకొండా రవి కొండల్ రాజు తదితరులు పాల్గొన్నారుఝ

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కుంభం రోడ్ షో



-వలిగొండ లో రోడ్ షో నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ మే 11న్యూస్ ఇండియా ప్రతినిధి :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ పట్టణ కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూరాష్ట్రంలో ఇందిరమ్మపాలన కొనసాగుతుందని,దేశంలో కూడా ఇందిరమ్మ పాలన రావడానికి ప్రతి ఒక్కరూపూనుకోవాలనిభారత దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబ వారసుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. మోడీకి హటావో దేశ్ కి బచావో అన్న నినాదాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఈనెల13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్,కుంభం విద్యాసాగర్ రెడ్డి,బోళ్ల శ్రీనివాస్,కంకల కిష్టయ్య,పల్లెర్ల రాజు,బత్తిని సహదేవ్,కాసుల వెంకన్న,బత్తిని సైదులు గౌడ్,ఐటి పాముల రవీంద్ర,ఎమ్మె లింగస్వామి,నవీన్, పర్వతం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూనపురి రాములు10 వ వర్ధంతి

- హాజరైన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్



వలిగొండ మే 11న్యూస్ ఇండియా ప్రతినిధి :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం కునపురి రాములు10 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ విచ్చేసి వారి స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూనపురి రాములు యొక్క ఆశయాల సాధన కోసం మనందరం పోరాడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కునపూరి కవిత, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పడమటి దామోదర్ రెడ్డి, పబ్బు వెంకటరమణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దయన్న ఎట్లున్నవ్..

- నిన్ను ఓడించి తప్పు చేసినం.
- కాంగెసోళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయినం.
- భయపడకు నీకు అండగా ఉంటామని మహిళల ఆశీర్వాదం
- ఈ సారి కారు గుర్తుకే మా ఓటు అంటూ సంపూర్ణ మద్దతు.



పాలకుర్తి మే11 ( న్యూస్ ఇండియా ప్రతినిధి కోల రాము )
దయన్న ఎట్లున్నవ్..
నిన్ను ఓడగొట్టుకొని తప్పు చేసినం గా కాంగెసోళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయినం
భయపడకు నీకు అండగా ఉంటామని ఈ సారి కారు గుర్తుకే మా ఓటు అంటూ మహిళలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలంలోని పలు గ్రామాలలో సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్దకు ఓటు అడుగటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెళ్లగా...అక్కడ ఉన్న ఉపాధి హామీ కూలీలు కాంగ్రెస్ కండువా తీసేసి ఆప్యాయంగా దయన్న వద్దకు వెళ్లి నిన్ను ఓడించి తప్పు చేసినం.. ఈ సారి బిఆర్ఎస్ పార్టీ కే మా సంపూర్ణ మద్దతు అంటూ మహిళలు ఆశీర్వాదం అందించారు.

## కెసిఆర్ పెట్టిన పథకాలను చూసి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించండి

విక్రమ్ గౌడ్ జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



న్యూస్ ఇండియా (టేక్మాల్ ప్రతినిధి జైపాల్ మే 11) ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోళ నియోజకవర్గం జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గా ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్ కుసంగి గ్రామ మైనారిటీ అధ్యక్షుడు లయ కాలి ఉపాధ్యక్షుడు అబ్దుల్ బీఆర్ఎస్వి టేక్మాల్ మండల్ అధ్యక్షుడు లింగమయ్య కుసంగి గ్రామ ఉపాధ్యక్షుడు పోతురాజు మల్లేశం పోల్కం శ్రీనివాస్ కుసంగి యూత్ అధ్యక్షుడు మహిపాల్ బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ పోతురాజ్ మహేష్ మరియు బుడ్డోళ్ళ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# జోరుగా కాంగ్రెస్ బైక్ ర్యాలీ.

## బయ్యారం మండల కేంద్రంలో పోలీసు కావతు,...ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

ఎస్పీ పండరీ చేతన్



న్యూస్ ఇండియా తెలుగు మే 12 (బయ్యారం రిపోర్టర్ కేస మునీందర్ )మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... రేపు 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలంలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ పండరీచేతన్ బయ్యారం మండల కేంద్రంలో తమ బలగాలతో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి గాంధి సెంటరు మీదుగా,గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ పండరీచేతన్, సిఐ రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని పోలింగ్ బూతులు 44 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ,ఆ కేంద్రాలలో ఓటర్లు డబ్బు, మద్యం,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును ప్రశాంత వాతావరణంలో వినియోగించేందుకు పౌరులకు రక్షణ కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తునట్లు తెలిపారు. ఎలాంటి అవాంతరాలు ఎదురైనా పోలీస్ శాఖ సర్వ సన్నదంగా ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ,మౌలానా హెడ్ కానిస్టేబుల్ పాపారావు,ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గడపగడప ప్రచారం



వలిగొండ మే 11 న్యూస్ ఇండియా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, ఎంపీటీసీ సామరామిరెడ్డి ముఖ్య నాయకులుగా పాల్గొని గ్రామ శాఖ ఆధ్వర్యంలో వేములకొండ గ్రామంలో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని
ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం సెక్రెటరీ కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం ఉపాధ్యక్షులు కాడిగళ్ల రవి గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్, ఎస్ కే రసూల్, పులిపలుపుల మల్లేష్, గాజుల యాదగిరి, కోయగూర రామ మల్లయ్య, కాడిగళ్ల లింగయ్య, రామచంద్రు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతుగా: కురుమసంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం



న్యూస్ ఇండియా తెలుగు మే 11(మందమర్రి చిలుక సంజీవ్): గాందరి వనంలో జరిగిన జిల్లా కురుమసంగం సమావేశంలో శనివారం జిల్లాఅధ్యక్షులు గుంట శ్రీశైలం మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా కురుమలకు రాజకీయ అవకాశం కల్పించిన పాపాన పోలేదు కానీ రేవంత్ రెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కురుమలకు పోయిన శాసనసభ ఎన్నికలలో రెండు ఎమ్మెల్యే టికెట్స్ ఇవ్వడమేకాకుండ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కురుమకు ప్రభుత్వ విప్ ఇచ్చి కురుమల ఆత్మగౌరవం కాపాడడం జరిగింది అంతేకాకుండా కురుమ సెపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాఅని ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఎమ్మెల్యే ఆద్వర్యంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంజరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కురుమలకు రెండో విడత గొర్రెలను ఇస్తాఅనిచెప్పి వందలకోట్ల డీడీ లు కట్టించుకొని ఇవ్వకుండా కురుమలను మోసం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ దృష్టికి తీసుకుపోవడంతో వెంటనేస్పందించి ఎలక్షన్అవ్వడంతోటే రేవంత్ రెడ్డి ద్వారా డీడీ ల అమౌంట్ తిరిగి ఇప్పిస్తాను అని చెప్పడమే కాకుండా స్థానికంగా కురుమలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాఅని చెప్పడం జరిగిందన్నారు. మంచిరియల్ జిల్లా కురుమకులబంధవులు అందరూ పెద్ద ఎత్తున ఓట్లు ఎంపీ అభ్యర్థి గడ్డంవంశీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

---

- జై కాంగ్రెస్ అంటూ నినాదాలు.



(న్యూస్ ఇండియా రిపోర్టర్ ఎల్లంకి వెంకటేష్ గూడూరు మహబూబాబాద్)
గూడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు రామేష్ చంద్రర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొమ్మాల్ గార్ల ఆధ్వర్యంలో 200 బైకులతో కాంగ్రెస్ జోరుగా ప్రచారం నిర్వహించింది. ప్రచారంలో చివరి రోజు అయిన శనివారం రోజున గూడూరు పట్టణంలో నర్సంపేట వెళ్ళు పెట్రోల్ బంక్ నుండి టౌన్ లో తిరుగుతూ వడ్డెర గూడెం కలకత్తా తండా, టేకుల తండాలలో కాంగ్రెస్ కార్యకర్తలు జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో ప్రచారం కొనసాగించారు. పోరిక బలరాం నాయక్ తప్పకుండా గెలుస్తారని ప్రచారంలో చివరి రోజు అయిన శనివారం నాడు కాంగ్రెస్ ప్రచారం ప్రత్యేకంగా కొనసాగింది.అదేవిధంగా గూడూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు బైకులతో పాటు ఆటోలలో కూడా ర్యాలీని నిర్వహించి పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథి మాధవపెద్ది రమేష్ రెడ్డి , మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య.మండల కాంగ్రెస్ నాయకురాలు.ఐలబోయిన సమ్మక్క. గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్ గూడూరు మండల సీనియర్ నాయకులు నాయకులు గూడూరు మండల కార్యదర్శి సుర గంగయ్య. మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్. మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి సునీల్.పేరాల సురేందర్.టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు. సీనియర్ నాయకులు రాస మల్ల రాములు. యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్ మనోజ్. సూర శ్రీనివాస్. యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య కిషన్.తంగళ్ళపల్లి కృష్ణ. మండల నాయకులు ఓర్సు రాజేందర్.మండల నాయకులు గోపగాని శ్రీను. నాగేల్లి వీరస్వామి నాగేల్లి వెంకన్న.మండల.శ్రీను మండల ఉపేందర్. దూడ మల్లయ్య.మండల రామచంద్రయ్య. పానుగంటి వీరస్వామి. శివరాత్రి వెంకటేష్. వాంకుడోత్ సోమన్న. శివరాత్రి శ్రీనివాస్ ఓర్సు ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నాంచారి వినయ్. గోలి డానియల్.చిన్నూరి సతీష్.బెజ్జం మధు. అరికాల కళ్యాణ్. బెజ్జం వెంకటేష్. దోమ శ్రీను. కురింద కళ్యాణ్. మాజీ వార్డ్ నెంబర్ వాంకుడోత్ శ్రీనివాస్. మండల సీనియర్ నాయకుడు ధరావత్ కిషన్ నాయక్, మాజీ వార్డ్ నెంబర్ వాంకుడు రవి నాయక్, వాంకుడోత్ సోమన్న, బేతం వంశీ..వాంకుడోత్ రవి.దారావత్ బాలు.ధారావత్ గోలియా.వాంకుడోత్ బాలు.వాం కూడా శీను.ధారావత్ దూదియా.వాంకుడోత్ శంకర్.వాంతులు షాప్ అన్న.రవి.బానోద్ ధర్మ సూరా వెంకట్ నారాయణ, బత్తుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

---

## బలరాం నాయక్ కు మద్దతు గా జడ్పీ కోఆప్షన్.ఖాసిం.

- సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాజీ సర్పంచ్ ముక్క.లక్ష్మణరావు.
- బిఆర్ఎస్, బిజెపికి ఓట్లు వేస్తే వృధా.
- పార్టీలకు అతీతంగా మద్దతు: కో ఆప్షన్ ఖాసిం.

(న్యూస్ ఇండియా రిపోర్టర్ ఎల్లంకి.వెంకటేష్ గూడూరు మహబూబాబాద్)మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికలలో పోరిక.బలరాం నాయక్ పోటీ చేస్తుండడంతో ఆయనకు మద్దతుగా మహబూబాబాద్ జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖాసిం పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు.
గూడూరు మండల కేంద్రంలోని ఖాసిం నివాసంలో శనివారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖాసిం మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఓట్లు వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కచ్చితంగా అభివృద్ధి జరుగుతుందని అందుకే పోరిక బలరాం నాయక్ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు కాసిం అన్నారు. అదేవిధంగా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మణరావు మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా గత 2015 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీలోనే సేవలందించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వచ్చినంక బిఆర్ఎస్ పార్టీలో అహర్నిశలు కష్టపడ్డా కూడా గుర్తింపు లేకుండా పోయిందని కాబట్టి పోరిక బలరాం నాయక్ మద్దతు తెలుపుతున్నట్టు రానున్న రోజులలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడంలో తన వంతు పూర్తి సహకారం ఉంటుందని అందుకే పార్లమెంట్ ఎన్నికలలో పోరిక బలరాం నాయక్ గెలిస్తే అభివృద్ధి మెరుగ్గా ఉంటుందని వారు తెలిపారు. జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖాసిం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, సర్పంచులు సంధ్య సూర్యనారాయణ రావు, జాటోత్ జ్యోతి హుమ్లా, బాల్ నాయక్, సభావత్ రాజు, ఎంపీటీసీ కవిత వెంకన్న, మాజీ ఎంపీటీసీ జైపాల్, డైరెక్టర్ సారయ్య, భద్య, నవీన్, పూల్ సింగ్, భరత్,లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రచారంలో దూసుకెళ్తున్న దొంతి సైన్యం

- పార్లమెంటరీ ఎన్నికలలో బలరాం నాయక్ గెలుపు ఖాయం
- మానుకోట పై ఎగరనున్న కాంగ్రెస్ జెండా
- కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మంచినీళ్ల నాగరాజు

న్యూస్ ఇండియా :నర్సంపేట : రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని గెలిపించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మంచినీళ్ల నాగరాజు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహిచారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదిన జరగనున్న ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పలు అభివృద్ధి పథకాలు ప్రారంభం అయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పథకాలు యువతకు లక్ష రూపాయల వేతనంతో ప్రభుత్వ ఉద్యోగం, రైతులకు రుణమాఫీ, పేదింటి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు నారి న్యాయం కింద అందించడం జరుగుతుందని,జాతీయ ఉపాధి హామీ కూలీలతో సహా దేశంలోని కార్మికులందరికీ రోజువారి వేతనం 400 రూపాయలు శ్రామిక న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వ్యక్తి,ప్రతి వర్గం యొక్క సామాజిక ఆర్థిక సమానత్వం కోసం కుల గణన జరుగుతుందని పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి మానుకోట పై కాంగ్రెస్ జెండా ఎదురవేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మంచినీళ్ల నాగరాజు ,బీరం భరత్ రెడ్డి,జన్ను మురళి, బీరం భాస్కర్ రెడ్డి, బీరం రవీందర్ రెడ్డి,సముద్రాల సదానందం, ఇస్లావత్ వీరన్న,ముత్యాల రేవంత్,
భాష పాక వగ్రాజ్,మచ్చ కంటి మనోజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## హోరెత్తించిన ఝాన్సమ్మ బైక్ ర్యాలీ

- పాలకుర్తి నియోజకవర్గంలో ఝాన్సీ రెడ్డి ప్రచారం
- రాయపర్తి, మైలారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో
- చివరి రోజు సందర్భంగా డా. కడియం కావ్య గెలుపు కోరుతూ
- ఊరూరా ప్రచారంలో పాల్గొన్నా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



న్యూస్ ఇండియా తెలుగు మే 12 ( తెలంగాణ బ్యూరో రిపోర్టర్ వెంకన్న గౌడ్ ) రాయపర్తి మండలం : అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అంతకు రెట్టింపుగా కష్టపడాలి, మన అభ్యర్థి డా, కడియం కావ్యకి అత్యధిక మెజారిటీ అందించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందివ్వాలి.
ఈ సందర్భంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని పౌరులకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు బిజెపి కుట్రలు ప్రారంభించిందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభిస్తే, ఉపాధి హామీ పనులను మేము ప్రారంభించామని బిజెపి చెప్పుకోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా కో ఆర్డినెటర్లు, తదితరులు, పాల్గొన్నారు.

### హోరెత్తించిన ఝాన్సమ్మ ర్యాలీ.....

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ప్రచార జోష్ పెంచిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి. అనంతరం: రాయపర్తి మండల సెంటర్ లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రసంగించిన ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.
ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాయపర్తి మండలంలో ప్రచారం చేస్తూ డా. కావ్య గెలుపు కోసం కష్టపడ్డ మీ అందర్నీ కాపాడుకుంటాం,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల జీవితాలు బాగుపడుతాయి, ఆలోచించి ఓటు వెయ్యండి, 15 సంవత్సరాలు మోసపోయాం, మళ్ళీ మోసపోతే గోసపడుతాం, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకుందాం: బచ్చనగోని గాలయ్య



చౌటుప్పల్. మే11.న్యూస్ ఇండియా.రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటికి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్ల శంకర్, ఉడుతా రామలింగం, ఎస్ ఏ రహమాన్, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, ఉడత రాజు, దాసరి యాదయ్య, మనోహర్, భాస్కర్, గుండెబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతుగా: కురుమసంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం



న్యూస్ ఇండియా తెలుగు మే 11(మందమర్రి చిలుక సంజీవ్): గాందరి వనంలో జరిగిన జిల్లా కురుమసంగం సమావేశంలో శనివారం జిల్లాఅధ్యక్షులు గుంట శ్రీశైలం మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా కురుమలకు రాజకీయ అవకాశం కల్పించిన పాపాన పోలేదు కానీ రేవంత్ రెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కురుమలకు పోయిన శాసనసభ ఎన్నికలలో రెండు ఎమ్మెల్యే టికెట్స్ ఇవ్వడమేకాకుండ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కురుమకు ప్రభుత్వ విప్ ఇచ్చి కురుమల ఆత్మగౌరవం కాపాడడం జరిగింది అంతేకాకుండా కురుమ సెపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాఅని ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఎమ్మెల్యే ఆద్వర్యంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంజరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కురుమలకు రెండో విడత గొర్రెలను ఇస్తాఅనిచెప్పి వందలకోట్ల డీడీ లు కట్టించుకొని ఇవ్వకుండా కురుమలను మోసం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ దృష్టికి తీసుకుపోవడంతో వెంటనేస్పందించి ఎలక్షన్అవ్వడంతోటే రేవంత్ రెడ్డి ద్వారా డీడీ ల అమౌంట్ తిరిగి ఇప్పిస్తాను అని చెప్పడమే కాకుండా స్థానికంగా కురుమలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాఅని చెప్పడం జరిగిందన్నారు. మంచిరియల్ జిల్లా కురుమకులబంధవులు అందరూ పెద్ద ఎత్తున ఓట్లు ఎంపీ అభ్యర్థి గడ్డంవంశీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ ను గెలిపించుకుందాం: రాజేందర్ గౌడ్

చౌటుప్పల్. మే11. న్యూస్ ఇండియా.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవాని నగర్ లోని 19 వ వార్డు, 39 వ బూత్ లో బి.ఆర్.ఎస్ మున్సిపల్ నాయకులు వరగంటి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలల్లోనే పూర్తిగా విఫలమైంది అని అన్నారు. మహిళలు, వృద్ధులు, రైతులు మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారు అని అన్నారు. క్యమా మల్లేష్ విజయం ఎవరు ఆపలేరని అన్నారు. 39 వ బూత్ లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరగంటి మహేందర్ గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, మారుపాక శ్రీశైలం గౌడ్, రేణుకుంట్ల రమేష్, వెంకటేష్, సుర్వి గణేష్ గౌడ్, వరగంటి వరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- భవిష్యత్తు నిర్ణయించేది మీరే
- ఒక్క ఓటు అని వదిలేస్తే
- అధికారమే తారుమారు
- తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ జర్నలిస్ట్ సాయి



నర్సింహులపేట, న్యూస్ ఇండియా (ప్రతినిధి)
మనం ప్రయాణించాల్సిన బస్సు, రైలో తప్పిపోతే కాస్త ఆలస్యమైన గమ్యస్థానం చేరుకోవచ్చు అదే ఓటు వేయకపోతే మళ్లీ ఐదేళ్ల దాకా ఆ అవకాశం కోల్పోయినట్లు. మనది ఒక్క ఓటే కదా అని నిర్లక్ష్యం చేస్తే ఐదేళ్ల నిర్లక్ష్యానికి గురవుతాం ఒక్క ఓటు తేడాతో ఎన్నో సంచలనాలు చోటు చేసుకున్నఈ ప్రభుత్వాలు కూలిపోయాయి ఎందరో అధికారాలు దూరమయ్యాయి చేతికి అంది వస్తాయన్న అవకాశాలు కాకుండా పోయాయి. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ జర్నలిస్ట్ సాయి మాట్లాడుతూ 1999లో ఒక ఓటు తేడాతో వాచ్ పేయి అధికారం కోల్పోయాడు. ఒక్క ఓటు తేడాతో ఆంగ్లంపై గెలిచి హిందీ మన దేశ జాతీయ బాపుగా గుర్తింపు పొందింది. 2008లో రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు సిపి జోషి ఒక్క ఓటు తేడాతో ఓడిపోయాడు. ఆయన గెలిస్తే ముఖ్యమంత్రి పదవి వరించేది. 1576లో అమెరికాలో ఒక్క ఓటు తేడాతో జర్మన్ కు బదులుగా ఇంగ్లీషు అధికార భాష అయింది. చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి కాబట్టి మీకున్న ఒక్క ఓటుకు అంతటి శక్తి ఉందేమో, నీ ఒక్క ఓటే సంచలనం సృష్టించొచ్చు కాబట్టి అభివృద్ధి చేసే వారికి ఓటు వేయండి మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోండి అని వారు అన్నారు.

# బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీఎన్ రెడ్డి సమక్షంలో



వలిగొండ మే 11న్యూస్ ఇండియా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ శివరాత్రి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ఇతర వార్డ్ మెంబర్లు బొంత నరసింహ,వరికుప్పల వెంకటేష్,శివరాత్రి దశరథ,100 పైగా ఇతర కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు సి ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరడం జరిగింది వారికి సీఎన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు బిజెపి పార్టీ విధివిధానాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని వారన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు,దాసరి మల్లేశం పడమటి జగన్మోహన్ రెడ్డి, దంతూరిసత్తయ్య,బిజెపి యువనాయకులు చిట్టెడి అభితేజ్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజల కోసం పోరాడుతున్న నాకు ఒక అవకాశం కల్పించండి

- ఎండి.జహంగీర్
- సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి

వలిగొండ మే 11న్యూస్ ఇండియా ప్రతినిధి :నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న తనను రాజకీయంగా చూడకుండా ప్రజల కోసం పోరాడే అభ్యర్థిగా ఓటేసి గెలిపించాలని సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈరోజు మండల పరిధిలోని వర్కట్పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజా ఉద్యమాల పట్ల అనేక పోరాటాలు నడిపిన నాకు ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేస్తూ ఒక అవకాశం కల్పించి ఎంపీగా గెలిపించాలని రాజకీయంగా చూడకుండా ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు డబ్బున్న బడా నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవని ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిగా ముందుకు వచ్చిన తన పట్ల మంచి నిర్ణయం తీసుకొని ఓటు వేసి గెలిపించాలని కోరారు భువనగిరిపార్లమెంటుకు మూడుసార్లు ఇప్పటికే ఎన్నికలు జరిగాయనిమూడుసార్లు ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ఏనాడు గ్రామాలనుప్రజలనుపట్టించుకోలేదని అటువంటి వారందరికీ తగిన బుద్ధి ఈ ఎన్నికల్లో చెప్పాలని కోరారు తనను ఎంపీ గా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు భువనగిరి కేంద్రంగాఅందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కలుకూరి రామచందర్,సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,చేగురి నరసింహ,ఆకుల మారయ్య,మాడుగుల వెంకటేశం,రొండి మల్లేశం,నాగేల్లి లక్ష్మయ్య,రొండి రాములు,చేగురి రాములు,మెట్టు లక్షమమ్మ,మాడుగుల కృష్ణవేణి,సిర్పంగి స్వప్న,వేముల జ్యోతి బస్,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని అక్కున చేర్చుకున్న- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



న్యూస్ ఇండియా తెలుగు మే 12 ( తెలంగాణ బ్యూరో రిపోర్టర్ వెంకన్న గౌడ్ )మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 1క్వింటా బియ్యాన్ని, 5000/- రూపాయలు అందించి కుటుంబాన్ని అక్కున్న చేర్చుకొని అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని వారి కుటుంబానికి అండగా నిలవడం ఎంతో సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, అమ్మిరెడ్డి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అధికారంలోకి వచ్చేది బిజెపిపార్టీనే

- కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గోసపడుతున్నాం
- మోడీ ని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారు
- నేను గెలిచిన తరువాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత నాది



న్యూస్ ఇండియా తెలుగు మే 12 ( తెలంగాణ బ్యూరో రిపోర్టర్ వెంకన్న గౌడ్ ) : గ్రేటర్ వరంగల్ పరిధిలోని హంటర్ రోడ్డులో గల హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.
అధికార కాంగ్రెస్ పార్టీ వేల కోట్లు డబ్బులు పంచి ఇక్కడ గెలవాలని చూస్తుంది.వాళ్లు ఇచ్చే డబ్బులు తీసుకొండి.. ఓటు మాత్రం బిజెపికి వేయండి.మోడీ ని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారు.
నేను గెలిచిన తరువాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత నాది.కాంగ్రెస్ కి ఎందుకు ఓటు వేయ్యాలి?
కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి అయిన మహిళలకు లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అని ఇవ్వనందుకా?
రైతు బంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం 15000/- ఇస్తా అని ఇవ్వనందుకా?
వృద్ధులకు, వితంతులకు, గీత, పద్మశాలి కార్మికులకు 2000/- నుండి 4000/- ఇస్తా అని ఇవ్వనందుకా?
రైతులకు రుణమాఫీ చేస్తా అని చెయ్యనందుకా?
వికలాంగులకు 6000/- పెన్షన్ ఇస్తా అని ఇవ్వనందుకా?
మహిళలకు ప్రతి నెల 2500/- ఇస్తా అని ఇవ్వనందుకా?
కాంగ్రెస్ హామీలు అన్ని పేరుకే.. ప్రజలకు చేసింది ఏమీ లేదు.అరూరి రమేష్ అనే నేను వరంగల్ ప్రజలకు అందరికీ తెలుసు.12 కోట్ల మరుగుదొడ్లు కట్టించి మహిళల ఆత్మ గౌరవం కాపాడారు.వరంగల్ రైల్వే స్టేషన్ ను మరియు కాజీపేట జంక్షన్ ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు.నాలుగు కోట్ల మంది పేదవారికి ఇండ్లు కట్టించారు మోడీ.వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి ఎలా ఉండబోతుందో మీరే చూడండి.మేధావులు, ఉద్యోగులు, యువత, కార్మికులు, కర్షకులు ప్రజలు అందరూ మోడీ నాయకత్వమే కోరుకుంటున్నారు.మా ఓటు కమలం పువ్వు గుర్తుకే అని ప్రజలు డిసైడ్ అయ్యారు.మా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో పని చేస్తున్నారు.మా బిజెపి సైనికులు వాల్లే అభ్యర్థి అనే విధంగా ప్రచారం చేస్తున్నారు.ఎంత పోలింగ్ శాతం పెరిగితే మనకు అంత మెజారిటీ పెరుగుతుంది.పోలింగ్ శాతం పెంచేలా కార్యకర్తలు ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలి.వరంగల్ పార్లమెంట్ లో బిజెపి పార్టీ 2 లక్షల మెజార్టీతో విజయం సాధించబోతుంది.ఈ 13 తేదిన ప్రజలు అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు. హన్మకొండ మరియు వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి, వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్,జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,టీడీపీ,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే శివారు ప్రాంతాల అభివృద్ధి : ఎమ్మెల్యే కే.పి.వివేకానంద...



కుత్బుల్లాపూర్ మే11 (న్యూస్ ఇండియా ప్రతినిధి జె. యాకుబ్ )
మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని నిన్న సాయంత్రం 129 – సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే కే.పి.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కే.పి.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రాంతంతో పాటు శివారు ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుతుబుల్లాపూర్ నియోజకవర్గాన్ని 6000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ ను మరింత అభివృద్ధిని చేసేందుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో పాటు ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి ని మే 13 న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులూ, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి కవిత ఇంటింటి ప్రచారం



న్యూస్ ఇండియా తెలుగు మే 12 (బయ్యారం రిపోర్టర్ కేస మునీందర్ )మహబూబాబాద్ జిల్లా బయ్యారం,:.. మండల కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు అధ్వర్యంలో బయ్యారం సంత రోడ్ నుండి సాయిబాబా గుడి వరకు జరిగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్, బిజెపి ల ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలకు మేలు జరగాలంటే, తెలంగాణ బాగుపడాలంటే బి ఆర్ ఎస్ ను గెలిపించుకోవలసిన అవసరం ఎంతో ఉందని కావున బి ఆర్ ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని మహబూబాబాద్ వాణి పార్లమెంట్ లో వినిపించేలా చేద్దామని ప్రతి ఓటరుకు విజ్ఞప్తి చేశారు, ఇంటింటి ప్రచారం లో బి ఆర్ ఎస్ బయ్యారం మండల అధ్యక్షులు తాతా గణేష్ నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్,ఏనుగుల ఐలయ్య,పాక్స్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, జరుపుల శ్రీను,బండమీది సంపత్, ఆడిదల వీరభద్రం,లక్ష్మణ్ నాయక్, గౌరారం ఎంపీటీసీ వజ్జ భద్రయ్య, మాజీ సర్పంచ్ వాంకుడోత్ జగన్, తాటి వెంకన్న మురళీకృష్ణ,నీలారపు సంపత్,రేఖ యాకయ్య, మండా నవీన్,టిల్లు, కీర్తి ఉదయ్, ఉమేష్,నవీన్,గణేష్ ప్రశాంత్ సందీప్,పాషా,శరత్ మరియు మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు....



కుత్బుల్లాపూర్ మే11 (న్యూస్ ఇండియా ప్రతినిధి జె. యాకుబ్ )
మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ గాజుల రామారం డివిజన్ రోడామేస్త్రీ నగర్ లో %ట% నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి , టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి పాల్గొన్నారు.

# ఆమె జీవితం అందరికీ ఆదర్శం..!

# అమ్మను మించిన దైవం లేదు...

**(మాతృ దినోత్సవం సందర్భంగా న్యూస్ ఇండియా ప్రత్యేక కథనం)**



కోక్కుల వంశీ, న్యూస్ ఇండియా ప్రతినిధి – వేములవాడ ఇంచార్జి..

ఆకాశాన్ని అడిగితే చెబుతుంది అమ్మ ప్రేమ తన కంటే విశాలమైందని.. సాగరాన్ని అడిగినా చెబుతుంది అమ్మ మనసు కన కంటే లోతైనది అని.. కొండ తేనేను అడిగితే చెబుతుంది అమ్మ మమత తన కంటే తియ్యగా ఉంటుందని.. తియ్యని రాగాలు పలికే కోయిలను అడిగినా చెబుతుంది.. అమ్మ పిలుపు తన పాట కంటే అద్భుతమైనదని.. కొవ్వొత్తిని అడిగితే చెబుతుంది..

అమ్మ త్యాగం తన కంటే కోటి రెట్లు ఎక్కువని,, భూదేవిని అడిగినా చెబుతుంది.. అమ్మ అంటేనే ఓర్పు అని.. ఓర్పు అంటేనే అమ్మ అని., అందుకే ఈ సృష్టిలో అమ్మే గొప్పది.. అమ్మ కన్నా మిన్న ఎవ్వరూ లేరు' అని కొందరు కవులు, మేధావులు చెబుతుంటారు. అయితే అమ్మ గురించి మనం ఎంత మాట్లాడినా తక్కువే అవుతుంది. అంత కమ్మనిది అమ్మ ప్రేమ. కడుపులో నలుసు పడిన నాటి నుండి తొమ్మిది నెలల పాటు ఎంతో సహనంతో.. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని తన రక్త మాంసాలు పంచి పునర్జన్మనెత్తుకుంటుంది. అయితే అప్పటివరకు పడిన పురిటినొప్పులను కాస్త.. బిడ్డ ఒడిలో పడిన వెంటనే మరచిపోతుంది. వీటన్నింటి సంగతి పక్కనబెడితే, ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా మదర్స్ డే ఎందుకు జరుపుకుంటారు.. ఎప్పుడు జరుపుకుంటారు.. అనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే మాసంలోని రెండో ఆదివారం నాడు మాతృ దినోత్సవం (మదర్స్ డే) జరుపుకుంటారు. అయితే తల్లుల దినోత్సవం జరుపుకోవడం వెనుక ఓ పెద్ద చరిత్ర మరియు ఓ నేపథ్యం ఉంది..

**– మదర్ ఆఫ్ గాడ్స్..**

గ్రీస్ దేశంలో 'రియా' అనే దేవతను 'మదర్ అఫ్ గాడ్స్'గా భావించి సంవత్సరానికి ఒకసారి నివాళి అర్పించేవారు. 17వ శతాబ్దంలో బ్రిటన్లో తల్లులకు గౌరవంగా 'మదరింగ్ సండే' పేరిట ఉత్సవాన్ని నిర్వహించేవారు. 'జూలియవర్డ్ హెరీవే అనే మహిళ అమెరికాలో 1872లో తొలిసారిగా ప్రపంచ శాంతి కోసం మదర్స్ డే ను నిర్వహించాలని ప్రతిపాదించిది...

**– మదర్స్ డే కోసం..**

అన్న మేరీ జర్విస్ అనే మహిళ 'మదర్స్ ఫ్రెండ్ షిప్ డే' జరిపించేందుకు ఎంతగానో క్రషి చేసింది. ఆమె 1905 సంవత్సరంలో మే 9వ తేదీ మరణించగా.. ఆమె కుమార్తె మిస్ జెర్విస్ మాతృ దినోత్సవం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసింది. దీంతో 1914 నాటికి అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లో ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని అప్పటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్' నిర్ణయించారు.

**– మాతృ దినోత్సవాన్ని..**

ఇదే ఆనవాయితీని కాలక్రమేణా ప్రతి సంవత్సరం జరుపుకోవడం ప్రారంభించారు. అప్పటి ప్రతి ఏటా మే నెలలోని రెండో ఆదివారం మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు..

**– ప్రత్యక్ష దైవమే అమ్మ..**

ఈ ప్రపంచంలో అత్యంత పేదవాడు అంటే డబ్బు లేని వాడు కాదు... ఎవరైతే అమ్మ ప్రేమను దక్కించుకోలేకపోతారో వారే అసలైన పేదవారు. అమ్మ ప్రేమను దక్కించుకున్నవారు అత్యంత కోటీశ్వరులు.. బిడ్డను ప్రేమగా చూసే ప్రతి తల్లి 'మదర్ థెరిసా' నే అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అమ్మ నడకతో పాటు నాగరికతనూ నేర్పిస్తుంది. అంతులేని ప్రేమానురాగాలను పంచుతుంది. ఆప్యాయతకు మారుపేరైన తల్లి 'ప్రత్యక్ష దైవమే'.

## ఎన్నికల సిరాలు తయారు చేసేది మన హైదరాబాదు లోనే




న్యూస్ ఇండియా తెలుగు మే 12 ( తెలంగాణ బ్యూరో రిపోర్టర్ వెంకన్న గౌడ్ )
ఎన్నికల్లో ఓటు మాత్రమే కాదు.. సిరా చుక్కది కూడా కీలక పాత్రే. అందుకే ఓ కవి అంటాడు.. 'నీ వేలిపై సిరా చుక్క దేశ ప్రగతికి వేగు చుక్క'. సామాన్యు నుంచి సెలబ్రెటీల వరకు ఎన్నికల రోజు తాము ఓటు వేసినట్లు సినా చుక్కతో ఉన్న వేలిని చూపిస్తుంటారు. మనం ఓటేశామని చెప్పడానికి గుర్తు మాత్రమే కాదు.. దొంగ ఓట్లను నిరోధించే ఆయుధం సిరా చుక్క. భారత్ తో పాటు ఇతర దేశాల్లో ఎన్నికల వేళ ఓటేసిన అభ్యర్థికి సిరా చుక్క పెట్టడం ఆనవాయితీ చేశారు. దేశ గతిని మార్చే ఓటు.. ఆ ఓటు వేసినట్లు ఖరారు చేసే సిరా చుక్క మన హైదరాబాద్ లోనే తయారు చేస్తున్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధన 37 ప్రకారం ఓటు వేసిన వ్యక్తికి ఎడమ చేయి చూపుడు వేలుపై సిరా గుర్తును పెడ్తారు. ఈ సిరా చుక్క పెట్టే పద్ధతిని 1962 లో ప్రవేశ పెట్టింది ఎన్నికల సంఘం. సిరా చుక్క బాటిల్ ని భారత ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాలకు సరఫరా చేస్తుంది.

ఎన్నికల సమయంలో వాడే సిరా చుక్కను మొదట కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ కంపెనీ వారు తయారు చేసి సరఫరా చేసేవారు. భారత్ లో ఎక్కడ ఎన్నికల జరిగినా ఇక్కడ నుంచే సరఫరా అయ్యేది. ఆ తర్వాత 1990 నుంచి సిరా చుక్క తయారీ హైదరాబాద్ లో మొదలైంది. ఉప్పల్ లోని రాయుడు లాబరేటీస్ అనే సంస్థ ఎన్నికల సంఘం కి సిరా చుక్క సప్లై చేస్తుంది. మైసూర్ కంపెనీతో పోల్చితే ఇది చిన్న సంస్థ అయినప్పటికీ.. దేశాల్లోని ఎన్నికల కోసం దాదాపు వంద దేశాలకు ఇండెలబుల్ ఇంక్ ని సప్లై చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిథులు తెలిపారు. భారత్ తో పాటు శ్రీలంక, నైజీరియా, మాల్దీవులు, ఇథియోపియా, జాంబియా, దక్షిణాఫ్రిక, ఈస్టర్ తిమోర్ తదితర దేశాలకు పంపిణీ చేస్తున్నామని కంపెనీ నిర్వాహకులు చెబుతున్నారు.

ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రెట్ పర్సెంటేజ్ బట్టి చెరిగిపోయే సమయం ఉంటుందని తెలిపారు. ఈ ఇంక్ ని 5 ఎంఎల్, 10 ఎంఎల్, 25 ఎంఎల్, 50 ఎంఎల్, 60 ఎంఎల్, 100 ఎంఎల్ పరిమాణంలో ఉండే బాటిల్స్ లో తయారు చేసి రెడీ చేస్తామన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘానికి 5 ఎంఎల్ బాలిటిల్స్ ని సరఫరా చేస్తున్నామన్నారు. ఒక బాటిల్ దాదాపు 300 మందికి సరిపోతుందని తెలిపారు. ఇటీవల బిహార్ పంచాయతీ ఎన్నికల్లో సిరాకు బదులు మార్కర్స్ ఆర్డర్స్ వచ్చినట్లు రాయుడు ల్యాబరేటీస్ తెలిపింది. ఈ కంపెనీలో ప్రస్తుతం 25 మంది స్టాఫ్ పనిచేస్తున్నారని ఏడాదికి దాదాపు 50 నుంచి 60 కోట్ల వరకు సంస్థ టర్నోవర్ ఉంటున్నట్లు సమాచారం.

## ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతుగా: కురుమసంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం



న్యూస్ ఇండియా తెలుగు మే 11(మందమర్రి చిలుక సంజీవ్): గాందరి వనంలో జరిగిన జిల్లా కురుమసంగం సమావేశంలో శనివారం జిల్లాఅధ్యక్షులు గుంట శ్రీశైలం మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా కురుమలకు రాజకీయ అవకాశం కల్పించిన పాపాన పోలేదు కానీ రేవంత్ రెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కురుమలకు పోయిన శాసనసభ ఎన్నికలలో రెండు ఎమ్మెల్యే టికెట్స్ ఇవ్వడమేకాకుండ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కురుమకు ప్రభుత్వ విప్ ఇచ్చి కురుమల ఆత్మగౌరవం కాపాడడం జరిగింది అంతేకాకుండా కురుమ సెపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాఅని ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఎమ్మెల్యే ఆద్వర్యంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంజరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కురుమలకు రెండో విడత గొర్రెలను ఇస్తాఅనిచెప్పి వందలకోట్ల డీడీ లు కట్టించుకొని ఇవ్వకుండా కురుమలను మోసం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ దృష్టికి తీసుకుపోవడంతో వెంటనేస్పందించి ఎలక్షన్అవ్వడంతోటే రేవంత్ రెడ్డి ద్వారా డీడీ ల అమౌంట్ తిరిగి ఇప్పిస్తాను అని చెప్పడమే కాకుండా స్థానికంగా కురుమలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాఅని చెప్పడం జరిగిందన్నారు. మంచిరియల్ జిల్లా కురుమకులబంధవులు అందరూ పెద్ద ఎత్తున ఓట్లు ఎంపీ అభ్యర్థి గడ్డంవంశీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by M Ramesh, Printed at KRK Printers #2-3-703, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013, Published at # 502, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana -500029, Editor : M Ramesh, RNI NO: TELTEL/2021/81802, CELL NO: 6303006954, newsindiatelugudaily@gmail.com